ప్రథమ వార్షికోత్సవ ప్రత్యేకం...

APTEL/2014/14090

# శ్రీ మణికంఠ

ఎడిటర్: పచ్చార్ల ఆంజినేయులు నాయుడు

ఆధ్యాత్మిక, సామాజిక త్రైమాసిక పత్రిక

| Volume : 2 | Issue : 1 | Sep - Nov - 2015 | Pages: 10 | Rs.6/- |
|---|---|---|---|---|
| సంపుటి : 2 | సంచిక : 1 | సెప్టెంబర్ - నవంబర్ - 2015 | పేజీలు : 10 | వెల : 6/- |

## మకరజ్యోతి దర్శనం జనవరి 15న !



- ఇది అరుదైన విషయమే
- ఆలయం తెరిచేది నవంబరు 16న...
- రాష్ట్రంలో దీక్షల సందడి అక్టోబరు నుండి మొదలు

శబరిమలలో యధాప్రకారం జనవరి 14న కనిపించే స్వామి అయ్యప్ప మకరజ్యోతి ఈసారి జనవరి 15 సాయంత్రం దర్శమివ్వనుంది. కేరళ ప్రభుత్వం నిర్వహించే అయ్యప్ప ఆలయ అధికారిక వెబ్‌సైట్ ఈ విషయం ప్రకటించింది. జ్యోతి దర్శనాన్ని 'మకర విలక్కు'గా కేరళ ప్రభుత్వం పిలుస్తుంది. మలయాళ పంచాంగం ప్రకారం మకర సంక్రమణం ఈసారి జనవరి 15 వస్తుంది. అందువల్లే మకర విలక్కు అదే రోజు ఉంటుందని సమాచారం. జనవరి 15న మకరజ్యోతి దర్శనం కావడం చాలా అరుదు. జనవరి 15న మకర జ్యోతి దర్శనం రావడం గత 30 ఏళ్లలో ఇది 5వ సారేనని మండల దీక్ష తీసుకొనే భక్తులంతా ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని శబరిమల అయ్యప్ప ఆలయ ప్రధాన పూజారి రాజీవ్ కంఠారు చెప్పారు. శబరిమల వెళ్లాలనుకునే భక్తులు అయ్యప్ప జ్యోతి దర్శనానికే అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. మిగతా 2వ పేజీలో...

## వినాయక వ్రతకథ

### సెప్టెంబర్ 17న వినాయకచవితి



(సూతమహాముని శౌనకాది మహామునులకు విఘ్నేశ్వరోత్పత్తియు, చంద్రదర్శన దోషకారణమును, తన్నివారణమును చెప్పసాగెను)

పూర్వం గజరూపము గల రాక్షసేశ్వరుండు శివుని గూర్చి ఘోరతపం బొనర్చెను. అతని తపమునకు మెచ్చి పరమేశ్వరుడు ప్రత్యక్షమై వరంబు కోరుకొమ్మనెను. అంత గజాసురుండు పరమేశ్వరుని స్తుతించి 'స్వామీ ! నీవు ఎల్లప్పుడు నా ఉదరమునందే వసించియుండు' మని కోరెను. భక్తసులభుండగు ఆ మహేశ్వరుండు అతని కోర్కెదీర్చ గజాసురుని యుదరమందు ప్రవేశించి సుఖంబున ఉండెను.

కైలాసమున పార్వతీదేవి భర్తజాడ తెలియక పలు తెఱంగుల అన్వేషించుచు కొంత కాలమునకు గజాసుర గర్భస్థుండగుటం తెలసి రప్పించుకొను మార్గంబు గనుక పరితపించుచు విష్ణుమూర్తిని ప్రార్థించి తన పతి వృత్తాంతము తెలిపి ' ఓ మహానుభావా! పూర్వము భస్మాసురుని బారి నుంచి నా పతిని రక్షించి నాకొసంగితిని. ఇప్పుడు కూడ ఉపాయాంతరముచే రక్షింపు'మని విలపించెను. శ్రీహరి పార్వతిని ఊరడించి పంపెను. అంత ఆ హరి బ్రహ్మాది దేవతలను పిలిపించి గజాసుర సంహా రమునకు గంగిరెద్దుల మేళమే యుక్తమని నిశ్చయించి నందిని గంగిరెద్దుగ అలంకరించి బ్రహ్మాదిదేవతలందరిచే తలకొక వాయిద్యమును ధరింపజేసి తానును చిరుగంగలు సన్నాయిదాల్చి గజాసురపురంబు జొచ్చి జగన్మోహనంబుగా ఆడించుచుండెను. ఇది గజాసురుండు విని, వారల పిలిపించి తన భవనమునెదుట నాదించ నియమించె.

## ప్రేమ మూర్తి... దివ్యమూర్తి సత్యసాయి భగవానుడు...



- ఖండాలు దాటిన సత్యసాయి సేవా సైన్యం
- నవంబరు 23న సత్యసాయి 90వ జయంతి

భగవాన్ సత్యసాయి ప్రేమమూర్తిగా, ఆధ్యాత్మిక గురువుగా విశ్వవ్యాప్తంగా ఆరాధ్యదైవమయ్యారు. చిన్న కుగ్రామమైన పుట్టపర్తిలో జన్మించిన సత్యనారాయణ తన చిన్నతనం 14వ ఏట సత్యసాయిగా ప్రకటించుకున్నారు. సనాతన ధర్మాలైన సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసలనే పంచసూత్రాలనే సత్యసాయి ప్రవచనాలయ్యాయి.

మిగతా 2వ పేజీలో...

## రారా. .. కృష్ణయ్యా !

### (సెప్టెంబర్ 6వ తేది శ్రీకృష్ణాష్టమి)



'కృష్ణా నా గుండెల్లో ఎటూ ఉన్నావు నా పూజా మందిరంలో కొలువైతే ఇంకా సంతోషిస్తాను. నిత్యం పూజించుకోవడానికి నీ విగ్రహాన్నివ్వు' – అష్ట భామలలో ఇష్టసఖి రుక్మిణి భక్తితో కోరింది.

ఏ రూపిమిస్తాడు నాథుడు ! రామావతారమా, పరశురామావతారమా? ద్వారకాధిపతి కృష్ణుడా, యోగీశ్వర కృష్ణుడా ? దేవేరులలో ఎంతో ఆసక్తి.

చేతిలో కవ్వం పట్టుకున్న ముచ్చటైన బాలకృష్ణుడి మూర్తిని ప్రసాదించాడు. పరమాత్మ ! బాల్యమంటే అంత మమకారం ! భక్తులు 'చిన్ని కృష్ణా' అని పిలువగానే... స్వామి మనసు రేపల్లెవైపు మళ్లుతుంది.

మిగతా 5వ పేజీలో...

## త్యాగానికి ప్రతీక ... ఈదుల్ అజ్‌హా

వివరాలు 4లో...

## మతాతీత ఆధ్యాత్మిక పర్వం – మొహర్రం

అక్టోబర్ 15న మొహర్రం ప్రారంభం – 24న మొహరం పండుగ

వివరాలు 6లో...

## విజయదశమి

### అక్టోబరు 22 దసరా



భారతీయులు జరుపుకునే పండుగలన్నింటిలో మకుటాయమైనది శరన్నవరాత్రులు. ఈ సమయంలో చంద్రుని వెన్నె పరాకాష్ట స్థితిలో ఉండి అందరికీ ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. కాని శరదృతువు మనలను రోగాలపాటు చేస్తుంది కనుక ఆ బాధలను నివారించుకోవాలంటే ఆయా దేవతలను స్తుతించి, సేవించడమే మానవ ధర్మమని దేవీ భాగవతం చెబుతుంది. అలా స్తుతించడం చేత సుఖాన్నిచ్చే రాత్రినే నవరాత్రి అంటారు. నవరాత్రి శబ్ధం ఆశ్వీయుజ శుక్ల పాడ్యమి మొదలు మహానవమి వరకూ చేసే ఆరాధన.

ఏదైనా ఒకే పండుగ ఒక రోజు ఉన్నప్పటికీ మనకు ఆనందమే అదే ఒక పండగ ఏకధాటిగా పదిరోజులున్నదీ అటే ఎంత ఆనందం కలుగుతుందో చెప్పేదేముంది. మహా ఆనందమే ! అటువంటి మహానందాన్ని మనకందించే పండుగ దసరా! ఈ పది రోజులు భక్తవత్సలమైన చండికను అర్పించాలని మత్స్యపురాణం తెలియచెబుతుంది.

మిగతా 7వ పేజీలో...

## కఠారుపల్లిలో గోసంరక్షణ కేంద్రం ఏర్పాటు !

ఖాద్రీ నరసింహుడి గోవుల సంరక్షణ ఎవరికీ పట్టాదా..?



ఫైల్ ఫోటో

శ్రీ మణికంఠ వార్తా కథనానికి స్పందన

వివరాలు 5లో...

## దీపావళి... జ్ఞానదీపం

### నవంబర్ 11న దీపావళి పర్వదినం



వివరాలు 8లో...

దీపావళి అంటే దీపాల వరుస ! దీప కాంతులతో చుట్టూ ఉన్న తిమిరాన్నే కాదు, మనసును చుట్టుముట్టిన చీకటినీ వదిలించుకోవాల్సిన సమయం ఇది. ప్రతి హృదయంలోనూ జ్ఞానదీపం వెలిగిననాడు... జగమంతా దీపావళే !



'గీత' ఆధ్యాత్మిక సారాంశ వ్యాసాలు

చిత్రలేఖనముతో వచ్చే సంచిక

( 2015 డిసెంబర్ – 2016 ఫిబ్రవరి)

నుండి ప్రారంభం

వివరాలు : 8వ పేజీలో...

హిందూ దేవతలు ఎంత మంది ...? వచ్చే సంచికలో

ఏ ఊరిలో గ్రంథాలయాలు వుంటాయో ఆ ఊర్లో విద్యావంతులు ఎక్కువ ఉన్నట్లు అంచనా

# మకరజ్యోతి దర్శనం జనవరి 15న !

మొదటి పేజి తరువాయి

ఈ దర్శనానికి వెళ్లడానికి ముందు 41 రోజుల (మండలం) పాటు నిష్టగా దీక్షలో ఉంటారు. ఈ దీక్ష తీసుకోవడానికి మకరజ్యోతి కనిపించే తేదీ అత్యంత ముఖ్యం. దానికి ముందు 41 రోజులు దీక్షలో ఉండే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకుంటారు. సాధారంగా గతంలో ఎప్పుడూ సంక్రాంతి పండుగ రోజునే అంటే జనవరి 14వ తేదీ సాయంత్రం ఆరు గంటల తరువాతే మకరజ్యోతి శబరిమలలో దర్శనమిచ్చేది. ఈ సారి మకర సంక్రమణం 15న రావడంతో మకరజ్యోతి అదే రోజున దర్శనమివ్వనుందని ఆలయం ప్రకటించింది.

**మండల మహొత్సవానికి ఏర్పాట్లు: నవంబరు 12న కార్తీక మాసం ప్రారంభం**

శబరిమలలో అయ్యప్ప ఆలయాన్ని ప్రతి నెలలో మాస పూజల కోసం ఆరు రోజులు తెరుస్తారు. అక్టోబరు నెలలో రెండు సార్లు తెరుస్తారు. తొలుత మాస పూజల కోసం అక్టోబరు 17న తెరిచి 22న మూసివేస్తారు. తిరిగి 'తిరునాల్ ఆట విశేష పూజల' కోసం తిరిగి అక్టోబరు 25న తెరిచి 26న మూసివేస్తారు. ఈ పూజలకు కేరళ తమిళనాడు నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారు. ఏటా మండల మహొత్సవం, మకర జ్యోతి ఉత్సవాలకు ఆంధ్రప్రదేశ్ నుంచి తెలుగు ప్రజలు లక్షల సంఖ్యలో వెళ్తుంటారు. ఈసారి మండల మహొత్సవ పూజల కోసం నవంబరు 16న ఆలయాన్ని తెరుస్తామని కేరళ ప్రభుత్వం ప్రకటించింది. అప్పటి నుంచి నిరంతరంగా డిసెంబరు 27 వరకు తెరిచే ఉంటుంది. అసలైన 'మండల పూజా మహొత్సవం' చివరి రోజున అంటే డిసెంబరు 27న నిర్వహిస్తారు. ఆ రోజు ఆలయాన్ని మూసివేస్తారు. తిరిగి మకరజ్యోతి పూజల ఉత్సవాల కోసం డిసెంబరు 30న ఆలయాన్ని తెరుస్తారు. అప్పటి నుంచి 2015 జనవరి 20 వరకూ ఆలయం తెరిచి ఉంటుంది. భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఎదురుచూసే మకరజ్యోతి జనవరి 15న కనిపిస్తుంది. ఆ తరువాత ఆఖరున పద్దెనిమిది మెట్ల పూజ నిర్వహించి జనవరి 20న ఆలయాన్ని మూసివేస్తారు. ఈ ఉత్సవాలకు వెళ్లేందుకు ఈసారి రాష్ట్రంలో ఇప్పటి నుంచే ప్రజలు పెద్ద సంఖ్యలో సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే చాలా మంది మండల దీక్షలు స్వీకరించారు. నవంబరు 16న ఆలయం తెరిచే రోజుకల్లా మండల దీక్ష పూర్తిచేసి ఆ రోజు శబరిమలలో ఆలయం తెరిచిన రోజునే అయ్యప్పను దర్శించుకోవడానికి ఎక్కువ మంది ఇష్టపడుతున్నానిరు. మకర జ్యోతికి, మండల పూజకు శబరిమలలో రద్దీ విపరీతంగా ఉంటున్నందున ఈసారి అంతకన్నా ముందే వెళ్లేందుకు అనువుగా ఎక్కువమంది మండల దీక్షలు తీసుకుంటున్నారు. ***ఇది ఇలా ఉండగా నవంబరు 12న కార్తీక మాసం ప్రారంభం కావడంతో అయ్యప్పభక్తులు మాలాధారణ, పూజలు, దీక్షలు, అయ్యప్ప దర్శనం కోసం ఆసక్తికనపరుస్తారు.***

# శబరిమలలో మణికంఠుడి మాసపూజలు

సెప్టెంబరు నెలలో కొన్ని మాసపూజల కొరకు 16-9-2015 సాయంత్రం మొదలు శబరిమల దేవాలయంలో పూజలు ప్రారంభమై 21-9-2015 రాత్రి వరకు సన్నిదానంలో మణికంఠుడి దర్శనం అనంతరం మూసివేస్తారు. అక్టోబర్ నెలలో తులా మాస పూజలకు గాను 17-10-2015 సాయంత్రం మొదలు 22-10-2015 రాత్రి వరకు అదే నెలలో ముందుగా శ్రీ చిత్తర పుట్ట తిరుణాల్‌కుగాను ఒక రోజు అనగా 9-10-2015 సాయంత్రం నుండి 10-12-2015 రాత్రి వరకు తెరిచెదరు. నవంబరు నెలలో మండల పూజామహొత్సవవం పురస్కరించుకొని 16-11-2015 మొదలు 27-12-2015 సన్నిధానం తెరిచియుండును.

16-11-2015 మండల పూజలు మొదలుకావడంతో అక్టోబరు నుండి అయ్యప్ప భక్తులు వివిధ ప్రాంతాల్లో మాలధరించి 41 రోజులు దీక్ష పూర్తిచేసి నవంబరు 16వ తేది సన్నిధానం తెరిచేవేళకు చేరుకునేందుకు ఆధ్యాత్మికంగా వస్తుంటారు. అలాగే ప్రతి యేటా నవంబర్16వ తేది నుండి డిసెంబరు 27 వరకు మండల మహొత్సవ పూజల్లో 41 రోజులు దీక్ష బూని పవిత్రమైన ఇరుముడి శిరస్సుపై దాల్చి బాలమణికంఠుడు శ్రీ ధర్మశాస్త్రా అయ్యప్పస్వామిని భక్తిశ్రద్ధలతో దర్శించుకోవడానికి పలుమార్లు అయ్యప్పమాల ధరించే భక్తులు రావడం భక్తిపారవశ్యానికే నిదర్శనం.

# సత్యసాయి భగవానుడు... ప్రేమ మూర్తి... దివ్యమూర్తి

మొదటి పేజి తరువాయి

ప్రేమించు, సేవించు, మానవసేవతోనే మాధవసేవ జరుగుతుందన్న సత్యాన్నిచాటారు. స్వార్థ ం వీడండి, సేవ చేయండి అని సేవలో ఉన్న సంతృప్తిని తెలియజేశారు. సత్యసాయి స్వయంగా విద్య, వైద్య తాగునీటి సేవలను అందించి భక్తులకు ఆదర్శంగా నిలిచారు. సాయిభక్తులు, సమాజసేవకు శ్రీకారం చుట్టారు. సత్యసాయి పేరిట సేవలను చేపట్టారు. జిల్లా, రాష్ట్రం అంటూ హద్దులేకుండా ఒక్క దేశానికే పరిమితం కాకుండా ఖండాలుదాటి దేశదేశాల ఎల్లలుదాటి విదేశాలకు సైతం సత్యసాయి సేవలు విస్తరించాయి. ప్రతిదేశాల్లోను సత్యసాయి సైన్యం కొన్ని లక్షలు మించి ఉండడం విశేషం. అయితే సత్యసాయిసేవా సైన్యం మిలియన్లను దాటిసేవలతో పాటు జాతీయ విపత్తులలో (వరదలు, తుపాన్లు, భూకంపాలు) బాధితులకు మేమున్నామంటు, సహాయ సహకారాలు అందిస్తున్నారు. భాష రాకపోయిన సరే, సేవచేయడానికి ఎల్లలు లేవంటూ సప్త సముద్రాలను దాటి చుట్టుసేవాలను విస్తరించారు. సత్యసాయి సేవా సంస్థల ద్వారా సేవలను పొందిన వారు కోట్లాది సంఖ్యలో ఉంటారనేది జగమేరిగిన "సత్య"ం. ఇదే సత్యసాయి సృష్టించిన "మహాసేవా ప్రపంచం"గా పేర్కొనవచ్చు. ఒక సత్యసాయి సేవాసమితి ఒకరి నిర్వహణ కావాలన్న ఆలోచన లేకుండా తమకుతాముగా ఇదొక సత్యసాయి విశ్వంగా పేర్కొనవచ్చు. సత్యసాయి ఏర్పాటుచేసిన సెంట్రల్ ట్రస్టు సైతం సాయి చేట్టిన సేవలను పారదర్శంగా కొనసాగిస్తోంది. ఇంతటితో ఆగక ప్రజలదహార్థిని తీర్చుకుంటున్న ట్రస్ట్ పుట్టపర్తి పరిసరాల్లోని ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని సత్యసాయి బాబా జయంతికి ఈయేడు వేడుకలను నిర్వహించడానికి ట్రస్ట్ వర్గాలు ప్రశాంతినిలయంలో ప్రత్యేక ఏర్పాటు, భక్తాదులు బాబా సమాధిని సందర్శించుకునేందుకు, ఇతరసౌకర్యాలపై ప్రణాళికలు సిద్దం చేస్తున్నారు.

**– కొత్తపల్లి శివయ్య**

# వినాయకుని పూజలో 21 ఆకులెందుకు ?



వినాయకుని 21 రకాల ఆకులతో (1. మాచీ పత్రం 2 బృహతీపత్రం (వాకుడాకు) 3 బిల్వపత్రం (మారేడు) 4 దూర్వాయుగ్మం ( గరిక) 5 దత్తూరపత్రం (ఉమ్మెత్త) 6. బదరీపత్రం (రేగు) 7 పామార్గ పత్రం (ఉత్తవేణి) 8 తులసీ పత్రం 9 చూతపత్రం (మావిడాకు) 1 కటవీర పత్రం (గన్నేరు) 11 విష్ణుక్రాంత పత్రం 12 దాడిమీత్రం (దానిమ్మ) 13 దేవదారు పత్రం 14 మరువక (మరువము) 15. సింధూర (వావిలి) 16. బాజీపత్రం 17. గండకీ పత్రం (దేవకాంచనము) 18. శమీపత్రం (జమ్మి ఆకు) 19. అశ్వర్థపత్రం (రావి ఆకు) 20. అర్జునపత్రం (తెల్లమద్ది) 21. అర్కపత్రం ( జిల్లెడు) పూజిస్తాం.
ఇవన్నీ ఔషధప్రాయమైన ఆకులు.
మన ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి.

ఆయా పత్రాల నుంచి వచ్చే గాలి, నాటి స్పర్శవల్ల శరీరం ఆరోగ్యవంతమవుతుంది. వీటిని నీటిలో కలపడంవల్ల వాతావరణ కాలుష్యం తగ్గుతుంది. 21 రకాల ఆకులతో పూజించడంలో మరో గూఢార్థం వుందని పురాణాలు వర్ణిస్తున్నాయి. అదేంటో తెలుసుకుందాం. త్రిమూర్తులు – బ్రహ్మ, విష్ణు మహేశ్వరులు (3), సూర్యచంద్రులు (2) పంచభూతాలు – గాలి, నేల, నీరు, నిప్పు, ఆకాశం (5) పంచప్రాణాలు – ప్రాణ, అపాన, వ్యాన, సమాన, ఉదానాలు (5) త్రిగుణాలు – సత్త్వ, రజో, తమోగుణాలు (3) త్రికాలాలు – భూత, భవిష్యత్, వర్తమానాలు (3) మొత్తం కలిపి 21. అంటే వినాయకుని 21 రకాల పత్రాలతో పూజించడంవల్ల ప్రకృతితో సహా సర్వదేవతలను పూజించినట్లవుతుంది. అదీ పరమార్థం.

# నిమజ్జనం ఎలా చేయాలి ?



వినాయక చవితికి, దసరాకు నవరాత్రులు నిర్వహించడం సంప్రదాయం. తొమ్మిది రోజుల పాటు పూజలు నిర్వహించి, ఆ తరువాత దేవతా మూర్తులను నిమజ్జనం చేయడం ఆనాదిగా వస్తున్నది. హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో గణేశ నిమజ్జనం ఘనంగా నిర్వహిస్తున్నారు. వినాయక చవితి నాడు కానీ 3,5,7,9వ రోజు కానీ నిమజ్జనం నిర్వహించాలి. అంటే బేసి సంఖ్య ఉన్న ఏ రోజైనా స్వామిని నిమజ్జనం చేయవచ్చు. నిమజ్జనం చేసే ముందు గణపతికి భక్తితో ధూపదీప నైవేద్యాలు సమర్పించాలి. తీర్థప్రసాదాలను అందరూ భుజించి ఆ తరువాత సంప్రదాయ బద్ధంగా నిమజ్జనం ఊరేగింపు నిర్వహిచాలి. నిమజ్జన ఊరేగింపు సమసయంలో ఉఉత్సాహంతో కేరింతలు కొట్టడం, పాటలు, నృత్యాలు సహజమే. గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించే సమయంలో ఎంతో శాస్త్రోక్తంగా పూజి చేసి మరీ ఉత్సవాలను ప్రారంభిస్తాం. మరి నిమజ్జనం చేసే సమయంలో ఎటువంటి సంప్రదాయం పాటించాలి ? ఏమం త్రాన్ని.. ఏ శ్లోకాన్ని పఠిస్తూ ఆ గణనాధుడ్ని నీటిలోకి వదలాలి? నిమజ్జన ఉత్సవ సమయంలో ఈ సంప్ర దాయాన్ని పాటించే వారు చాలా తక్కువమంది ఉంటారు...అసాధ్యమైన విషయమేమి కాదు కాబట్టి ప్రతి ఒక్కరూ గణనా థుడ్ని నీటిలోకి జారవిడిచే ముందు శ్రీగణేశం ఉద్వాసయామి... శోభనార్థం పునరా గమనాయచ అని చెప్పుకోవడం సంప్రదా యం.

**– శ్రీకాంత్ కోదూరు**




**జన్మదిన శుభాకాంక్షలు**

**పచ్చార్ల హరితశ్రీ కు (నవంబర్ 14) జన్మదిన శుభాకాంక్షలు...**

**తండ్రి :** పచ్చార్ల ఆంజినేయులు నాయుడు, **తల్లి :** పార్వతి
**బాబాయి :** పచ్చార్ల సురేష్ నాయుడు,
**తమ్ముడు :** పచ్చార్ల జయమణికంఠ నాయుడు,
మామయ్యలు : సిద్ధా హరినాయుడు, మనోహర్ నాయుడు, రమేష్ నాయుడు
అత్తమ్మలు : మంజుల, మౌణిక, భారతి
అమ్మమ్మ : సిద్ధా ఈశ్వరమ్మ,
తాతయ్య : పక్కీరప్ప,
పిన్ని : అరుణ, బాబాయి: లక్ష్మీపతి నాయుడు,
పెద్దమ్మ : ఇందిరమ్మ, పెద్దనాన్న : రామక్రిష్ణనాయుడు
సోదరులు : కార్తీక్, యశ్వంత్, పండు
బావలు: చైతన్య, సందీప్

**"శ్రీమణికంఠ పత్రిక" ప్రథమవార్షికోత్సవ శుభాకాంక్షలు ...**

**డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్, మహాత్మాగాంధి జయంతి శుభాకాంక్షలు**



బి. క్రిష్ణానాయక్
మండల విద్యాధికారి,
ఓ.డి.సి.



పక్కీరప్ప, టీచర్
జెడ్.పి.స్కూల్,
రెడ్డిపల్లి, నల్లమాడ.



వెంకటరమణానాయక్,
వైద్యాధికారి
మండల ప్రాథమిక
ఆరోగ్యకేంద్రం, ఓ.డి.సి.



బి.శ్రీరాములు నాయక్
మండల పశువైద్యాధికారి
(జిల్లా వైద్యాధికారుల
సంఘం అధ్యక్షులు)



టి.యం. భాస్కర్,
ఎల్.యస్.ఏ.
గౌనిపల్లి, ఓడిసి మం॥

**"శ్రీమణికంఠ పత్రిక" ప్రథమవార్షికోత్సవ శుభాకాంక్షలు ...**




**కదిరి పట్టణ, నియోజకవర్గ ప్రజలకు**
**వినాయకచవితి, బక్రీద్, దసరా**
**మరియు దీపావళి శుభాకాంక్షలు..**



**కందికుంట వెంకటప్రసాద్,**
Ex. M.L.A.,
కదిరి నియోజకవర్గం

**"శ్రీమణికంఠ పత్రిక" ప్రథమవార్షికోత్సవ శుభాకాంక్షలు ...**




**వినాయకచవితి, బక్రీద్, దసరా**
**మరియు దీపావళి శుభాకాంక్షలు..**



సిద్ధాచలపతినాయుడు
టిడిపి సీనియర్ లీడర్, Cell: 9490445511





సిద్ధా రాజమ్మ
ఇనగలూరు, ఓ.డి.సి.మం॥

**"శ్రీమణికంఠ పత్రిక" ప్రథమవార్షికోత్సవ శుభాకాంక్షలు ...**

రాష్ట్ర ఐటి & సమాచార ,
మైనార్టీ శాఖా మాత్యులు,
డా॥ పల్లెరఘునాథరెడ్డిగారికి
జన్మదిన శుభాకాంక్షలు....



మీ...
అక్కినేని రామానాయుడు
మండల కన్వీనర్ (టిడిపి)
ఓ.డి.చెరువు మం॥
Cell: 9441616560




క్షమించడంవల్ల గతం మారకపోయినా భవిష్యత్తు మాత్రం తప్పకుండా మారుతుంది.

# వినాయక వ్రతకథ

బ్రహ్మాది దేవతలు వాద్య విశేషంబులు భోరుసలుప జగన్నాటక సూత్రధారియగు ఆ హరి చిత్ర విచిత్రంబుగ గంగిరెద్దునాడించుచుండ...గజాసురుడు పరమానందభరితుడై 'మీకేమి కావలయునో కోరుకోండు ఒసంగెద' ననగ.. హరి సమీపించి 'ఇది శివుని వాహనమగు నంది, శివుని కనుగొనుటకు వచ్చెగాన శివునొసంగు' మని పలికె, ఆ మాటలకు గజాసురుడు నివ్వెరపడి అతినిని రాక్షసాంతకుండగు శ్రీహరిగా గుర్తించి తనకు మరణమే నిశ్చయమనుకొనుచు తన గర్భస్తుండగు పరమేశ్వరుని 'నా శిరస్సును త్రిలోక పూజ్యముగ చేసి, నా చర్మము ధరింపవే' యని ప్రార్థించి విష్ణుమూర్తికి తన అంగీకారము తెలిపెను. అంత విష్ణుమూర్తి నందిని ప్రేరేపించెను. నందియు తన శృంగములచే గజాసురుని చీల్చి సంహరించెను. అంత మహేశ్వరుడు గజాసుర గర్భము నుండి బహిర్గతుండై విష్ణుమూర్తిని స్తుతించెను. అంత ఆ హరి 'దుష్టాత్ముల కిట్లి వరంబులీయరాదు. ఇచ్చినచో పామునకు పాలు పోసినట్లగు' నని ఉపదేశించి బ్రహ్మాది దేవతలను వీడ్కొలిపి తానును వైకుంఠమునకేగెను. శివుడు నందికెక్కి కైలాసంబునకు అతివేగంబున జనియె.

కైలాసంబున పార్వతీదేవి భర్త రాకను దేవాదులవలన విని ముదమంది అభ్యంగన స్నానమాచరించుచు నలుగుపిండినొక బాలునిగ జేసి ప్రాణం బొసంగి సింహద్వారమునకాపుంచె. స్నానానంతరము పార్వతి సర్వాభరణముల అలంకరించుకొనుచు పత్యాగమనమును నీరక్షించుచుండె అంత పరమేశ్వరుడు వచ్చి నందినారోహించి లోపలికి పోబోవ సింహ ద్వారమందున బాలకుడు అడ్డగింప కోపావేశుండై త్రిశూలముచే బాలుని కంఠంబు దునిమి లోనికేగెను. అంత పార్వతీదేవి భర్తను గాంచి ఎదురేగి అర్ఘ్యపాద్యాదులచే పూజించెను. వారిరువురు పరమానందమున ప్రియభాషణములు ముచ్చటించుచుండ ద్వారమందలి బాలుని ప్రసంగము వచ్చెను. అంత మహేశ్వరుడు తానొనరించిన పనికి చింతించి తాను తెచ్చిన గజామర శిరంబును ఆ బాలునికి అతికించి బ్రాణంబొసంగి గజాననుండని నామం బొసంగెను. ఆ బాలుని పుత్ర ప్రేమంబున ఉమామహేశ్వరులు పెంచుకొనుచుండిరి. గజాననుండు తల్లిదండ్రులను పరమ భక్తితో సేవించుచుండెను. ఇతడు సులభముగా ఎక్కి తిరుగుటకు 'అనింద్యు' డను ఎలుకను వాహనముగా చేసుకొనెను. కొంత కాలమునకు పార్వతీపరమేశ్వరులకు కుమారస్వామి జనియించెను. ఇతడు మహా బలశాలి. వాహనము నెమలి, కుమారస్వామి దేవతల సేనానాయకుడై ప్రఖ్యాతి గాంచియుండె.

***విఘ్నేశాధిపత్యము:*** ఒకనాడు దేవతలు, మునులు, మానవులు పరమేశ్వరుని సేవించి విఘ్ను నివారణకొరకు ఒకని అధిపతిగా తమకు ఒసంగుమని కోరిరి. తాను జ్యేష్ఠుడను గనుక ఆ ఆధిపత్యము తన కొసంగుమని గజాననుడు కోరగా... గజాననుడు మరుగుజ్జువాడు, అనర్హుడు, అసమర్థుడు గావున ఈ ఆధిపత్యము తన కొసంగుమని కుమరస్వామియు తండ్రిని వేడుకొనిరి.

అంత ఆ కుమారుల జూచి ' మీలో నెవ్వరు ముల్లోకములందలి పుణ్యనదులలో స్నానమాడి ముందుగా నా యొద్దకు వచ్చెదరో, వారికి ఈ ఆధిపత్యంబు ఒసగడు' నని మహేశ్వరుండు పలుక అట్లేయని సమ్మతించి కుమారస్వామి నెమలి వాహనమును ఎక్కి వాయువేగంబున ఏగెను. అంత గజాననుండు ఖిన్నుడై తండ్రిని సమీపించి ప్రణమిల్లి 'అయ్యా నా అసమర్థత తామెటింగియు ఇట్లానతీయతగునే?! మీ పాద సేవకుండును. నాయందు కటాకక్షముంచి తగు ఉపాయంబు తెల్పి రక్షించవే !!" యని ప్రార్థింప మహేశ్వరుడు దయాళుడై 'సకృత్ నారాయణేత్యుక్త్వావుమాన్ కల్పశతత్రయ ! గంగాది సర్వతీర్థేషు స్నాతో భవతి పుత్రిక !' కుమారా ! ఒకసారి నారాయణ మంత్రమును జపించిన మాత్రమున మూడు వందల కల్పంబులు పుణ్యనదులలో స్నానమొనర్చిన వాడగుదువు' అని సక్రమంబుగా నారాయణ మంత్రము ఉపదేశింప గజాననుండు అత్యంత శక్తితో ఆ మంత్రమును పఠించుచు తల్లిదండ్రులకు మూడుసార్లు ప్రదక్షిణ లొనర్చెను.

ఆ మంత్ర ప్రభావమున అంతకు పూర్వము గంగానదిలో స్నానమాచరించ నేగిన కుమారస్వామికి గజాననుండు ఆ నదిలో



స్నానమాడి తనకెదురుగా వచ్చుచున్నట్లు కనిపించెను. ఆ విధముగా మూడుకోట్ల యాభై లక్షల నదులలో ఇటులనే చూసి అశ్చర్యపడుచు కైలాసంబున కేగి తండ్రి సమీపమందున్న గజాననుని గాంచి నమస్కరించి తన బలమును నిందించుకుని 'తండ్రీ ! అన్నగారి మహిమ తెలియక అట్లంటిని క్షమించుము' ఈ ఆధిపత్యము అన్నగారికే ఒసంగుము ' అని ప్రార్థించెను. అంత పరమేశ్వరునిచే భాద్రపద శుద్ధ చతుర్థినాడు గజాననుకి విఘ్నాదిపత్యం ఒసంగబడియె.

భాద్రపద శుద్ధ చతుర్థినాడు సర్వదేశస్థులు విఘ్నేశ్వరునికి తమ విభవము కొలది కుడుములు, పాలు, తేనె, అరటిపండ్లు, పానకము, వడపప్పు మొదలగునవి సమర్పించి పూజింప విఘ్నేశ్వరుడు సంతష్టుడై కుడుములు మున్నగునవి భుజించిము. కొన్ని వాహనమునకు ఒసంగియు, కొన్ని చేత వనించియు మంద గమనంబున సూర్యాస్తమయ వేళకు కైలాసంబున దిగి తల్లిదండ్రులకు ప్రణామంబు చేయబోవ... ఉదరము భూమికానిన చేతులు భూమికందవాయె.. బలవంతంగా చేతులానించిన చరణంబులు ఆకాశంబు చూచె... చంద్రుడుది చూసి వికటంబుగ నవ్వె.... అంత రాజదృష్టి గర్భంబు పగిలి అందున్న కుడుములు తత్ప్రదేశమునందు ఎల్లెడెల దొర్లెను. గజాననుండును మృతుండయ్యెను. అంత పార్వతి శోకించుచు చంద్రుని జూచి, 'పాపాత్ముడా ! నీ దృష్టి తగిలి కుమారుడు మరణించెను. కావున నిన్ను జూచినవారు పాపాత్ములై నీలాపనిందల పాలగుదురు గాక ' అని శపించెను.

***ఋషిపత్నులకు నీలాపనింద కలుగుట :*** పార్వతి శపించిన ఆ సమయాన సప్తరుషులు యజ్ఞము చేయుచు తమ భార్యలతో అగ్ని ప్రదక్షిణం చేయుచుండిరి. అగ్నిదేవుడు ఋషిపత్నులను మోహించి శాప భయంబున ఆశక్తుడై క్షీణించుచుండ ఆ సంగతి అగ్ని భార్యయగు స్వాహాదేవి గ్రహించి అరుంధతీ రూపం దక్క తక్కిన ఋషిపత్నుల రూపంబు తానే దాల్చి పతికి ప్రణయంబు సేయ ఋషులద్దానిని గనుగొని అగ్నిదేవునితో ఉన్నావారు తమ భార్యలే అని శంకించి ఋషులు తమ భార్యలను విడనాడిరి. పార్వతీ శాపానంతరం ఋషిపత్నులు చంద్రుని చూచుటచే వీరికిట్టి నీలాపనింద కలిగినది. దేవతలు మునులును ఋషిపత్నుల ఆపద పరమేష్ఠికిం దెల్ప అతడు సర్వజ్ఞుడగుటచే అగ్నిహోత్రుని భార్యయే ఋషిపత్నుల రూపంబు దాల్చి వచ్చుటకు తెల్పి సప్తఋషులను సమాధన పరచి వారితో కూడా బ్రహ్మ కైలాసంబునకు ఏతెంచి ఉమామహేశ్వరుల సేవించి మృతుడై పడియున్న విఘ్నేశ్వరుని బ్రతికించి ముదంబుగూర్చెను. అంత దేవాదులు ' ఓ పార్వతీదేవి ! నీవొసంగిన శాపంబున లోకంబుకెల్ల కీడు వాటిల్లెగాన దానిని ఉపసంహరింపుమని ప్రార్థించెను. అంత పార్వతి సంతుష్టాంతరంగియై కుమారుని జేరదీసి ముద్దాడి ' ఏ దినంబున విఘ్నేశ్వరుని చూచి చంద్రుడు నవ్వెనో ఆ దినంబున చంద్రుని చూడరాదు' అని శాపావకాశం బొసంగె. అంత బ్రహ్మాదులు సంతసించుచు తను గృహంబులకు ఏగి భాద్రపద శుద్ధ చతుర్థియందు మాత్రము చంద్రుని జూడక జాగరూకలై సుఖంబుగ ఉండిరి. ఇట్లు కొంత కాలంబు గడిచె.

***శమంతకోపాఖ్యానము:*** ద్వాపరయుగంబున ద్వారకావాసియగు శ్రీకృష్ణుని నారదుడు దర్శించి స్తుతించి ప్రియ సంభాషణంబుల జరుపుచు ' స్వామీ! సాయంసమయమయ్యెను. ఈనాడు వినాయక చతుర్థి గావున పార్వతీదేవి శాపంబుచే చంద్రుని చూడరాదు. గావున ఇజగృహంబున కేగెద శలవిండు' అని పూర్వ వృత్తాంతమంతయు శ్రీకృష్ణునికి దెల్పినారదుడు సర్వలోకమున కేగెను. అంత కృష్ణుడు ఆనాటి రాత్రి చంద్రుని చూడరాదని పట్టణంబున చాటింపించెను. నాటి రాత్రి శ్రీకృష్ణుడు క్షీరప్రియుడగుటచే తాను మింటివంక చూడక ప్రతిబింబము చూచి 'ఆహా ! ఇక నాకెట్టి అపనింద రానున్నదోయని సంశయమున ఉండెను. కొన్నాళ్లకు సత్రాజిత్తు సూర్య వరముచే శమంతకమణిని సంఆపదించి ద్వారకాపట్టణమునకు శ్రీకృష్ణ దర్శనార్థమై పోవ, శ్రీకృష్ణుడు మర్యాదచేసి ఆ మణిని మహారాజునకిమ్మని అడిగెను. అందుకతడు ' ఇది ఎనిమిది బారువుల బంగారమును దినంబున కొసంగును. ఇట్టిది ఏ ఆప్తునకైన ఎంతటి మందమతియైన ఇవ్వడు' అనెను. కృష్ణుడు పోనిమ్మని ఊరుకొనెను.

అంత ఒకనాడు సత్రాజిత్తు తమ్ముడు ప్రసేనుండు ఆ శమంత కమణిని కంఠమున ధరించి, వేటాడ అడవికి జన.. ఒక సింహమణిని మాంసఖండమని భ్రమించి ప్రసేనుని చంపి ఆ మణిని కొనిపోవచుండ ఒక భల్లూకము ( జాంబవంతుడు) సింహమును చంపి, మణిని తన కొండబిలమున తొట్టిలో పవళించియున్న కుమార్తెయగు జాంబవతికి ఆటవస్తువుగా ఒసంగెను. మరునాడు సత్రాజిత్తు తమ్ముని మృతి విని 'కృష్ణుండు మణి ఇవ్వలేదని నా సోదురుని జంపి రత్నమపహరించెనని పట్టణమున చాటెను. అది కృష్ణుడు విని, నాడు క్షీరమున చంద్ర బింబమును చూచిన దోష ఫలంబని ఎంచి దాని బాపుకొన బంధుసత మేతుడై అరణ్యమునకు పోయి వెదకగా ఒకచోట ప్రసేనుని కళేబరము, సింగపు కాలిజాడయు, పిదప భల్లూక చరణ విన్యాసంబును గాంచెను. ఆ దారిబట్టి బోవుచుండ ఒక పర్వత గుహ ద్వారంబు చూసి పరివార మును ఆచట విడిచి కృష్ణుడు గుహ లోపలికేగి అచట బాలిక ఉయ్యాలపై కట్టబడియున్న మణిని జూచి అచ్చటికి బోయి ఆ మణిచేత పుచ్చుకుని వచ్చుచున్నంత ఉయ్యాలలోని బాలిక యేడ్వదొడంగెను. అంత దాదియును వింత మనిషి వచ్చెననుచు కేకవేసెను.

అంత జాంబవంతుడు రోషావేశుండై చనుదెంచి శ్రీకృష్ణుని పైబడి అరచుచు, నఖంబుల గుచ్చుచు, కోరలం గొఱకుచు ఘోరంగా యుద్ధము చేయ కృష్ణుడును వానిని బడద్రోసి వృక్షముల చేతను, రాళ్ల చేతను, తుదకు ముష్టిఘాతములచేతను రాత్రింబగళ్ళు, ఎడతెగక ఇరువది ఎనిమిది దినములు యుద్ధమొనర్చ జాంబవంతుడు క్షీణబలుండై దేహంబెల్ల నొచ్చి భీతిచెందురు తన బలంబు హరింపజేసిన పురుషుడు రావణ సంహారియగు శ్రీరామచంద్రునిగా దలంచి అంజలి ఘటించి దేవాదిదేవా ! భకత్జనరక్షా ! నిన్ను త్రేతాయుగంబున రావణాది దుష్టరాక్షస సంహరణార్థమై అవతరించి భక్తజనులను పాలించిన శ్రీరామచంద్రునిగా నెఱింగితి. ఆ కాలంబున నాయందలి వాత్సల్యముచే వరంబు కోరుమని ఆజ్ఞమొసంగ నా బుద్ది మాంద్యమును మీత ద్వంద్వ యుద్ధంబు జేయవలెనని కోరుకొంటిని. కాలాంతకమున అది జరుగగలదని సెలవిచ్చితిని. అది మొదలు మీ నామస్మరణ జేయుచు అనేక యుగములు గడుపుచు ఇచటనుండు... ఇపుడు తాము నా నివాసమునకు దయచేసి నా కోరిక నెరవేర్చితిరి. నా శరీరంబంతయు శిథిలమై ప్రాణములు కడబట్టె. జీవితెచ్చె నశించె. నా అపరాదములు క్షమించి కాపాడుము... నీకన్న వేరు దిక్కులేదు అనుచు భీతిచెంది పరిపరి విధముల ప్రార్థింప శ్రీకృష్ణుడు దయాళుడై జాంబవతుని శరీరమంతయు తన హస్తంబుతో నిమిరి భయంబు బాపె, భల్లూకేశ్వరా ! శమంతకమణి సహకరించినట్లు నాపై ఆరోపించిన అపనింద బాపుకొన ఇటు వచ్చితిని గావున మనినొసగుము. అంత తన ఆలస్యమునకు పరితపించి బంధు మిత్ర సైన్యంబులకు ఆనందంబు కలిగించి కన్యారత్నములోను, మణితోను శ్రీకృష్ణుడు పురంబు చేరి నత్రాజిత్తును రావించి పిన్న పెద్దలను చేర్చి యావదృత్తాంతమును జెప్పి శమంతకమణిని ఒసగెను. అంత సత్రాజిత్తు 'అయ్యో! లేనిపోని నిందమోపి దోషంబునకు పాల్పడితిని' అని విచారించి మణి సహితముగా తన కూతురగు సత్యభానుడు భార్యగా సమర్పించి తప్పు క్షమింపుమని' వేడుకొనెను. శ్రీకృష్ణుడు సత్యభామను గైకొని మణి వలదని మరల ఒసంగెను. శ్రీకృష్ణుడు శుభముహూర్తమున జాంబవతీ సత్యభామలను పరిణయమాడ అచటికి వచ్చిన దేవాదులు, మునులు స్తుతించి ' మీరు సమర్థులు గనుక నీలాపనింద బాపుకొంటిరి, మాకేమి గతి?' ! అని ప్రార్థింప ప్రమాదవశంబున చంద్రదర్శనమయ్యేనేని ఆనాడు గణపతిని యధావిధి పూజించి, ఈ శమంతకమణి కథకు విని ఆక్షతలు శిరంబున దాల్చువారు నీలాపనిందలు పొందకుండెదరుగాక ' అని ఆనదతీయ దేవాదులు సంతసించి తమ నివాసంబులకేగి ప్రతి సంవత్సరం. భాద్రపద శుద్ధ చతుర్థియందు దేవతలు మహర్షులు మానవులు మున్నగువారందరు తమ తమ విభవము కొలది గణపతిని పూజించి అభీష్ఠసిద్ధి గాంచుచు సుఖముగ నుండికని పాపమోక్ష ప్రకారంబు శానకాది మునులకు వినిపించి సూతమహాముని వారిని వీడ్కొని నిజాశ్రమంబున కలిగె.

సర్వేజనా సుఖినోభవంతు.

**– శ్రీకాంత్ కోడూరు**
**సహసంపాదకులు**




# త్యాగానికి ప్రతీక ... ఈదుల్ అజ్‌హా



ఈ ప్రపంచం ఒక పరీక్షా స్థలి. మంచి కోసం... మార్పు కోసం, మానవుల సాఫల్యం కోసం విప్లవించే వారికి ఇక్కడ అడుగడుగునా పరీక్షలే. అయితే ఎన్ని పరీక్షలు ఎదురైనా చెక్కు చెదరని ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగిపోయిన వారినే విజయం వరిస్తుందన్నది చరిత్ర చెబుతున్న సత్యం. 'పరీక్ష' అనగానే ఎవరికైనా మొట్టమొదట గుర్తొచ్చేది హజ్రత్ ఇబ్రహీం గారే. ఎందుకంటే అసంఖ్యాకమైన గ్ని పరీక్షలెన్నో ఆయన ఎదుర్కొన్నారు. కన్నతండ్రి ఆయన్ని ఇంట్లోంచి గెంటేశాడు. ఊరివాళ్లు వెళ్లిపొమ్మన్నారు. పాలకులు ఆయనకు అగ్ని పరీక్ష పెట్టి దేశ బహిష్కరణ చేశారు. ఇంతకూ ఆయన ఏ నేరం చేస్తే ఈ విధమైన శిక్షలకు గురయ్యాడు ?

**దురాచారాలను ఎదిరించి...**

ఆయన చేసిన నేరం ఏమిటంటే, తాతముత్తాతల కాలం నుంచి వస్తున్న దురాచారాలను ఆయన ఎదిరించాడు. అన్యాయాలను, అక్రమాలను ప్రశ్నించాడు. అవినీతికి, అధర్మానికి ఎదురు తిరిగాడు. బహు దైవరాధన, విగ్రహారాధన, మహాపాపమన్నాడు. బడుగు, బలహీన వర్గాలు, పీడిత, తాడిత శ్రామిక వర్గాల గొంతుకగా మారాడు. అశ్లీలత, మద్యపానం, భ్రూణ హత్యలు, అంటరానితనం, సామాజిక నేరాలన్నాడు. పుట్టుకతోనే ఎవరూ ఉత్తములు, నీతులు కారని, మానవు లంతా సమానమేనని ప్రకటించాడు. పాలకుల పక్షపా తాన్ని, అణచివేతను, అధికార దుర్వినియోగాన్ని నిర్భయ ంగా ప్రశ్నించాడు. కులమతాలు, భాషాభేదాలు ప్రాంతీయ అసమానతలు, రంగు, రూపు, లింగ భేదాలు సమస్త వ్యత్యాసాలకు అతీతంగా మానవులందరికీ సమన్యాయం కావాలని నినదించాడు.

అయితే కొన్ని తరాలుగా వస్తున్న దురాచారాలను, విగ్రహారాధనను వ్యతిరేకించడాన్ని తండ్రి సహించలేకపోయాడు. సామాజిక నేరాలను రూపుమా పాలన్న ఆకాంక్షను సమాజం హర్షించలేకపోయింది. అన్యా యం, అణచివేతలు, అధికార దుర్వినియోగాన్ని ప్రశ్నించడం పాలకులకు రుచించలేదు. ఎంత మంది ఎన్ని కష్టనష్టాలకు గురిచేసినా ఆయన దైవంపై భారం వేసి ముందుకే సాగాడు. ఈ క్రమంలో ఆయన మరో రెండు గట్టి పరీక్షలు ఎదుర్కొన్నాడు. అయితే ఈ పరీక్షలు మానవుల నుంచి కాదు, దైవం నుంచి. ఆయన్ని విశ్వప్రభువు పరీక్షించాడు. భార్యాబిడ్డల్ని జన సంచారం లేని ఎడారి ప్రదేశంలో వదిలేసి రమ్మన్నాడు. హజ్రత్ ఇబ్రహీం ఆ పరీక్షనూ ఎదుర్కొన్నాడు. దైవాదేశాన్ని తు.చ. తప్పక శిరసావహించాడు. ఈ రోజు ప్రపంచ ముస్లిమయులు తీర్థజలంగా సేవిస్తున్న జమ్ జమ్ జలం ఆనాడు ఆ తల్లీ బిడ్డల ఆకలి, దప్పులను తీర్చడానికి దైవం చేసిన ఒక ఏర్పాటు.

**దేవుని మార్గంలో త్యాగం :**

దైవం ఆ తరువాత ఇబ్రహీంకు మరో పరీక్ష పెట్టాడు. ఈ సారి కన్నకొడుకును దేవుని మార్గంలో త్యాగం చేయ్యమని ఆజ్ఞాపించాడు. ఇబ్రహీం అలైహిస్సలాం ఈ ఆజ్ఞను కూడా సంతోషంగా స్వీకరించాడు. ఏ మాత్రం వెనుకాముందు ఆలోచించక తనయుని మెడపై కత్తి పెట్టేశాడు. దీనితో దేవుని కారుణ్య కడలి పొంగింది. తన ప్రియదాసుడైన ఇబ్రహీం పట్ల ఆయన ప్రసన్నత పతాకస్థాయిలో ప్రసరించింది. నా ప్రియ ప్రవక్తా ఇబ్రహీం నువ్వు స్వప్నంలో లీలా మాత్రంగా చేసిన నా సూచనను నిజం చేసి చూపించావు. నువ్వూ, నీ తనయుడు నా ఆజ్ఞ పాలన కోసం మానసికంగా సిద్ధమైన క్షణంలోనే నేను మీతో ప్రసన్నుడయ్యాను. నా పరీక్షలో మీరిద్దరూ ఘనంగా ఉత్తీర్ణత సాధించారు. ఇక కేవలం ఒక భౌతిక కార్యంగా మిగిలిపోయిన బలి తతంగంతో నాకు నిమిత్తమే లేదు. ఇప్పుడు మీ విశ్వాసం పరిపూర్ణతను సంతరించుకుంది. నా ప్రతి ఆదేశ పాలనలో అది నిరూపితమైంది. ఈ శుభసందర్భంలో మీ త్యాగనీరతికి గుర్తింపుగా ఒక స్వర్గ పొట్టేలును పంపుతున్నాను అఇన పలికింది దైవవాణి. అప్పుడు తనయుడు ఇస్మాయిల్ స్థానంలో ఆ స్వర్గ పొట్టేలును 'జిబహ్' చేశారు. ప్రపపంచ వ్యాప్తంగా ముస్లిం సోదరులు జరుపుకునే ' ఈదుల్ అజ్‌హా' పండుగ (బక్రీద్) ఆ మహానీయుల త్యాగస్మరణే.

**మానవాళికి స్ఫూర్తిదాయకం కావాలి :**

దైవ ప్రసన్నత కోసం దైవాదేశ పాలనలో ఆ మహనీయులు ఎలాంటి పరీక్షలను ఎదుర్కొన్నారో, ఎలాంటి సాహస స్థైర్యాలు కనబరిచారో, దైవంతో వారు ఏవిధమైన విశ్వాస బంధాన్ని కొనసాగించారో అర్థం చేసుకుని మనం కూడా ఆ దిశగా ప్రయత్నించాలి. దురాచారాలను, మూఢవిశ్వాసాలను దూరం చేయాలి. అందుకు అన్ని రకాల సామాజిక రుగ్మతలను సమాజం నుంచి దూరం చేయడానికి అందరికీ సమన్యాయం అందించడానికి వారు ఏవిధమైన కృషి చేశారో గ్రహించాలి. ఆ క్రమంలో ఎన్నో కష్టాలు, బాధలు సహించారో స్మరించుకుంటూ మనం కూడా అలాంటి సమాజ నిర్మాణం కోసం ప్రయత్నించాలి. దీని కోసం త్యాగం, సహనం, పరోపకారం, దైవంపై అచంచల విశ్వాసం లాంటి సుగుణాలు కావాలి. దీనితో పాటు దైవ ప్రసన్నతకు, ఇహతర సాఫల్యానికి పూలబాటలు పలికే ఈ పండుగ సందేశం మానవాళికందరికీ స్ఫూర్తిదాయకం కావాలని ఆశిద్దాం !

*– కొత్తపల్లి శివయ్య, ప్రతినిధి, శ్రీమణికంఠ*

# ఓం నమో ఆంజనేయం...




**బొమ్మణహాళ్ :**

ప్రముఖ దేవరనేమకల్లు ఆంజనేయస్వామి దేవస్థానంలో శ్రావణ మాసోత్సవాలు శనివారం ప్రారంభ పూజలు వైభవంగా నిర్వహించారు. శ్రావణ మాసంలోని నాలుగు శనివారాలు (ఆగస్టు 22, 29, సెప్టెంబరు 5, 12) ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు చివరి శనివారం 12వ తేదీన స్వామివా రికి పూలరథోత్సవం, సెప్టెంబర్ 13న ఆదివారం తెల్లవారుజామున స్వామివారి రథోత్సవం నిర్వహించనున్నట్లు రాయ దుర్గం గ్రూప్ దేవాలయాల కార్యనిర్వహ ణాధికారి, సభ్యులు, ఆలయ ధర్మకర్తలు శ్రీమంజునాథ ప్రతినిధికి తెలిపారు.

**స్వామివారిచరిత్ర :**

శ్రీకృష్ణదేవరాయల వారి పరిపాలన కాలంలో రాజుకు కుజ దోషం రావడంతో ఆయన స్థానంలో పరిపాలన సాగించిన వ్యాసమహర్షి దేశాటన సంద ర్భంగా నేమకల్లు ప్రాంతంలో విశ్రాంతి తీసు కున్నాడు.ఆ సయమంలో సమీపంలో నాగు పాము పుట్టలో వున్న ఆంజ నేయస్వామి విగ్ర హానికి ఆవుపాలు ఇవ్వ డంతో ప్రదేశ మహిమను గమనించి ఆలయ నిర్మాణం చేపట్టారు. ఈ నేపథ్యంలో ఒకే నక్షత్రాన నేమకల్లు ఆంజనేయ స్వామి ప్రతిష్ఠ తోపాటు కసాపు రం, మురడి (డి.హారే హళ్ మండలం)లో ఆంజనేయ స్వామి వారి విగ్రహాలను ప్రతిష్టించారు. దీనితో అప్పటి నుండి నేమకల్లు క్షేత్రం పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చెందింది. ప్రస్తుతం భక్తుల విరాళాలతోను, దేవాదాయశాఖ నిధులతోను, ధర్మ కర్తమండలి సభ్యుల సహా యసహకారాలతోను దేవాలయం అభివృద్ధి చెందుతోందని భక్తులు పేర్కొంటున్నారు. కాగా గుంతకల్లు మండ లంలోని కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి, డీ.హారే హళ్ మండలంలోని మురడి ఆంజనేయస్వామి ఆలయాలతో పాటు, బొమ్మనహళ్ మండలం నేమకల్లు ఆంజనేయస్వామి వారి దేవాల యాలు జిల్లాలోనే ప్రసిద్ధి గాంచాయి. వీటిని క్రీ.శ. 15వ శతాబ్ద ములో వ్యాసరాయలు ఏకకాలంలో ప్రతిష్టించినట్లు ఆలయ చరిత్ర చెబుతోంది. ఈ మూడు ఆలయాలు శ్రావణ మాసంలోని ఏదైనా శనివారాల్లో లేదా మంగళవారాల్లో ఒకే రోజు సందర్శిస్తే సకల పాపాలు తొలగి పోతాయని భక్తుల నమ్మకం.

**పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి :**

భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో ఎన్నో పవిత్రమైన శ్రీ ఆంజనేయస్వామి వారి మూలవిరాట్‌లను శిల్పాలు చేసినారు. కానీ శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దేవస్థానము



లో శ్రీ స్వామివారు భువి నుండి స్వయంగా ఉద్భవించినారు. తరువాత స్వామి మూలవిరాట్‌ను వ్యాసమహర్షుల వారు ఈ ప్రాంతంలో పర్యటించినపుడు ఒకే నిమిషయములో ఒకే ఘడియలో ప్రాణప్రతిష్ట చేసినారు. ఆ రోజు నుండి ఈ రోజు వరకు స్వామివారు విరాజిల్లుతున్నారు.

**శ్రావణమాస మహొత్సవాలు :** శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దేవస్థానమునందు ప్రతి యేటా ఆగస్టునెలలో ప్రారంభమై నాలుగు శనివారాలు శ్రావణమాస మహొత్సవములు, శ్రీ స్వామివారికి అత్యంత ప్రతీకమైనది. ఈ శ్రావణమాసంలో కర్ణా టక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నలు మూలల నుండి లక్షలాది మంది విచ్చేయుదురు. అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహి స్తుంటారు. అనంతపురం నుండి 105 కి.మీ. దూరంలో నల్లచెరువు పాత రైల్వేస్టేషన్‌కు సమీపంలో ( రెండు కిమీ. )ఆలయానికి చేరుకోవచ్చును.

*– పచ్చార్ల ఆంజినేయులు నాయుడు*

## ఓ.డి.సి. అయ్యప్పస్వామి దేవాలయంలో ఘనంగా 'మనగుడి' పూజలు





అనంతపురము జిల్లా ఓడిసి చెరువు మండలం సమీపంలో యం.కొత్తపల్లి బండపైన వెలసిన శ్రీధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయములో శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానము, ధర్మప్రచార కమిటి సంయుక్త నిర్వహణలో 'మనగుడి' కార్యక్రమము ద్వారా అందజేసిన పూజాసామాగ్రిని ఆగష్టు 29న అయ్యప్పస్వామి ఆలయములో, ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజినేయులునాయుడు ఆధ్వర్యంలో ఘనంగా 'మనగుడి' పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల తహసీల్దార్ మోహన్‌దాస్, విఆర్‌ఓలు కదిరప్ప, సుధాకర్‌లతో పాటు కస్తూరిబా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు, వడ్డివారిపల్లి, యం.కొత్తపల్లి గ్రామస్థులు, పరిసర గ్రామాలకు చెందిన ప్రజానీకం, భక్తులు పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించి, కంకణాలు అందజేశారు. ఆగస్టు 27న టిటిడి 'మనగుడి' పోస్టర్లను యం.పి.పి. ఇస్మాయిల్, రెవిన్యూ అధికారి షెక్షావలి, యం.పి.డి.ఓ. సహాయకఅధికారులు శ్రీనివాసులు, రమేష్‌రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగి రామచంద్రరెడ్డి, పిట్టా ప్రభాకర్‌రెడ్డి, నాగేష్, చంద్ర తదితర భజన కళాకారులు విడుదల చేశారు. కదిరిలో ఆర్‌డిఓ కార్యాలయంలో జానపద వృత్తికళాకారుల సంఘం అధ్యక్షులు నారాయణ, శేషఆర్ట్స్ శేషాద్రి ఆధ్వర్యంలో టిటిడి మనగుడి పోస్టర్లు డివిజనల్ పాలనాధికారి రియాజుద్దీన్, సిబ్బంది ఉదయ్ సమక్షంలో విడుదల చేశారు.








పార్వతీపుత్రా నమోనమ:
పరమశివా పుత్ర నమో నమ:

జన్మనిచ్చిన తల్లిదండ్రులకు
పాదాభివందనం
నమో నమ:



మాలలు వేసిన
మా గురుస్వామికి
పాదాభివందనం
నమో నమ:

వావర్‌మిత్రా
నమో నమ:
శబరిగిరిష
నమో నమ:

– ఎడిటర్

"శ్రీమణికంఠ పత్రిక" ప్రథమవార్షికోత్సవ శుభాకాంక్షలు ...





వినాయకచవితి, బక్రీద్, దసరా
మరియు దీపావళి శుభాకాంక్షలు..

బసిరెడ్డి మహేంద్రరెడ్డి,
ల్యాండ్‌లార్డ్, దొన్నికోట.
నల్లమాడ మండలం.





"శ్రీమణికంఠ పత్రిక" ప్రథమవార్షికోత్సవ శుభాకాంక్షలు ...

రాష్ట్ర ఐటి & సమాచార , మైనార్టీ శాఖా మాత్యులు,
డా॥ పల్లెరఘునాథరెడ్డిగారికి జన్మదిన శుభాకాంక్షలు....





బసిరెడ్డి కేశవరెడ్డి
టిడిపి మండల కన్వీనర్,
నల్లమాడ మం॥



పచ్చార్ల వెంకటరమణ నాయుడు
సొసైటీ డైరెక్టర్, ( దొన్నికోట గ్రా॥)
నల్లమాడ మండలం.

"శ్రీమణికంఠ పత్రిక" ప్రథమవార్షికోత్సవ శుభాకాంక్షలు ...

రాష్ట్ర ఐటి & సమాచార , మైనార్టీ శాఖా మాత్యులు,
డా॥ పల్లెరఘునాథరెడ్డిగారికి జన్మదిన శుభాకాంక్షలు





శుభాకాంక్షలతో..



జి. అల్లాబకష్
టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి

బి.యం.డి. ఇస్మాయిల్ ఆజాద్
యం.పి.పి. ఓ.డి.సి.

# రారా. .. కృష్ణయ్యా !



మొదటి పేజి తరువాయి...

యమునాతీరంలో... అందమైన పల్లె రేపల్లె, మధురాధిపతే అఖిలం మధురం అన్నట్లు... ఆపల్లెలో గోవులు అందమే, గోపబాలికలూ అందమే ! యశోదానందనుడైన చిన్ని కృష్ణుని ముద్దుమోము మరీ అందం !

చేతవెన్న ముద్ద చెంగల్వపూదండ  
బంగారు మొలతాడు పట్టుదట్టి  
సందె తాయెతులు సరిమువ్వ గజ్జెలు  
చిన్ని కృష్ణా నిన్ను చేరికోలుతు...

అంటూ రేపల్లె పిల్లలు ఆ పసివాడి చుట్టూ చేరిపోయేవారు! అమ్మలంతా చల్లనమ్మబోయిన వేళ... కిట్టయ్య అల్లరికి కొదవే ఉండదు ! ఏ నిమిషం ఎవరింట్లోకెళ్తాడో, ఏ ఉట్టికొడతాడో ఎవరికి తెలుసు ! కుండలోని మీగడంతా శుభ్రంగా తినేసి... కొడలి మూతికి కాస్త పూసిమరీ వచ్చేస్తాడా ! అత్తగా రేమనుకోవాలి ! 'దొంగకోడలు... వెన్నదొంగ కోడలు' అని జడపట్టేసుకుని... జగడానికి కాలుదువ్వదూ! 'బిందెడు పాలూ ఖాళీ చేసేసి నంగనాచిలా వెళ్తుఉన్నావ్ ? మా పిల్లలు గతేంకాను కృష్ణా !' అని బాలింత వాపోతుంటే ' బ్రేవ్.. బ్రేవ్ ' అంటూ తేన్పులతో వెక్కిరిస్తాడా ! ఆ ఇంట్లో నెయ్యి తాగి, ఈ ఇంట్లో కుండలు పడేస్తాడు. ఈ ఇంట్లో వెన్నతిని ఆ ఇంట్లో గిన్నెలుఎ దాచేస్తాడు... ఆ ఇంటి వారూ ఈ ఇంటివారూ తగువులాడుతుంటే .. రావిచెట్టు మీద కూర్చొని పకపకా నవ్వేస్తాడా ! పాలూ మీగడతైతే పర్వాపలేదు ! పరువాళ్లీ దోచేస్తాడు ... చిలిపి కృష్ణుడు ... ఓ ఇల్లాలైతే.. 'చేబ తింతి తప్పి పడెనని... ప్రాబల్య ముతోడ వచ్చి భవనము వెను కన్... మా బిడ్డ జలకమాడగ... నీ బిడ్డడు వలువదెచ్చె నెలతుక ! తగునే?' అంటూ యశోదమ్మపై కయ్యానికి పూబంతుల్లాంటి పదుచులతో పనేమిటి చెప్మా !

అయినా, వెన్నమీగడలూ జున్ను నైవేద్యాలూ తప్పించి, మరో రుచి తెలియని పరమ సుకుమారుడు ఆ పూతన చన్నుల చేతు ఎలా దిగమింగుకున్నాడో పాపం ! కన్నె గోపికల గుండెల మీద తారాడిన లేలేత పాదాలు... కాళింగుని పడగల మీద తకథిమి తకథిమి తాండవ నృత్యమెలా చేశాయో ! ఉట్టి అందుకోడానికే వేయి ఆగచాట్లు పడిన వేలెడంత పిల్లవాడు , చిటికెనవేలితో గోవర్ధనగిరినెలా ఎత్తాడో!

ఎవరు చెబుతారు ? మళ్లీ యశోదమ్మనే డగాలి ! కృష్ణానంద సంద్రంలో మునకలేస్తున్న ఆ నందుని ఇల్లాలికి, అంత తీరెకెక్కడిది బిడ్డడే ఆమె ప్రపంచం ! గోకులంలో ఆ తల్లి మహర్దశకు అసూయపడనివారు ఉండరు ! గంగాజనకుడికి నలుగుపెట్టి లాలపోయాలంటే ఎంత అదృష్టం ఉండాలి ! లోకకల్యాణ కారకుడికి తిలకం దిద్దాలంటే ఎంత పుణ్యం చేసుకోవాలి ! పాల సముద్రంలో తేలిపోయేవాడికి పాలబువ్వ తినిపించాలంటే ఎన్ని నోములు నోచుకోవాలి. ఆ అమ్మ అమాయకంగా 'కృష్ణా ! జాగ్రత్త పుట్లలవైపూ గుట్టలవైపూ వెళ్లోద్దమ్మా ! పాములుంటాయ్' అని హెచ్చరిస్తుంటే కిట్టయ్య 'అమ్మొ పాములే !' అంటూ బోలెడు భయం నటించేవాడట ! శేషతల్ప శాయికి సర్పాలంటే భయమేమిటి ! 'చీకట్లో ఆటలొద్దురా... పిశాచాలు తిరుగుతుంటాయ్' అని తల్లి షరతులు పెడుతుంటే, 'బాబోయ్ ! పిశాచాలే ' అంటూ కళ్లింతలు చేసేవాడట ! మహామహా రాక్షసుల్ని చంపినవాడికి, వీరికి పిశాచాలొక లెక్కా ! అంతా కృష్ణమాయ ! అంతా కృష్ణలీల !

ఎంత ముద్దుగానే యశోద ముంగిట ముత్యమైనా... అమ్మకీ ఓ రోజు కోపం వచ్చింది.. 'అన్నన్నా ! ఇంతల్లరా ! నీ పని చెబుతా ఉండు !' అంటూ రోటికి కట్టేసింది.

చిక్కడు సిరి కౌగిలిలో  
జిక్కడు సనకది యోగి చిత్తాబ్జములన్  
జిక్కడు శ్రుతిలతికావళి  
జిక్కెనతడు లీల తల్లి చేతన్ రోలన్!

ఆహా ! బమ్మెరవారెంత రమ్యంగా చెప్పారు ! ఏ గజేంద్రుడో పిలవగానే, సిరిదేవి బిగికౌగిలికి కూడా చిక్కకుండా పరుగులు తీసేవాడు...ఘోర తపస్సు ఆచరించే మహర్షులకు సైతం ఓ పట్టాన సాక్షాత్కారం ఇవ్వనివాడు, వేదవేదాంగాలకూ తన తత్వాన్ని పూర్తిగా బయట పెట్టనివాడు, ఆ తల్లికి మాత్రం ఎలా చిక్కాడు ! యశోదమ్మ బంధించింది తాడుతో కాదు... ప్రేమతో !

కృష్ణతత్వమూ ప్రేమతత్వమూ వేరు కాదు. ప్రేమ ఎక్కడో కృష్ణుడక్కడ ! కావాలంటే, మీరు ప్రేమార పిలిచి చూడండి... బుడిబుడి అడుగులేస్తూ బిరబిరా వచ్చేస్తాడు... చిన్ని కృష్ణుడు.

*– శ్రీకాంత్ కోడూరు, సహసంపాదకులు, శ్రీమణికంఠ*

# దళిత చైతన్య ప్రవక్త మరూరు చిన్నకదరయ్య స్వామి



రాప్తాడు మండలం మరూరు గ్రామంలో దళితుడే దేవుడిగా పూజలందుకున్నాడు. ఆయననే చిన్న కదరయ్య స్వామి. సర్వమతాల, కులాల మధ్య తారత మ్యాలు వద్దని చెప్పిన దళిత చైరత్య ప్రవక్త దళిత జాతి ఆత్మగౌరవాన్ని కాపాడిన ధీరుడిగా, మానవతావాదిగా, ఆరోగ్య ప్రదాతగా, కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా కదర య్యస్వామి పూజలందుకున్నారు. తీవ్రమైన కులవి వక్షకు గురవుతున్న దళిత జాతికి నేనున్నానంటూ, భరోసా ఇచ్చిన దళితోద్ధారకునిగా చరిత్రలో నిలిచిపోయారు.

**ఇదీ నేపథ్యం :** రెండు శతాబ్దాల క్రితం ఆంగ్లేయులు భారతదేశమంతటా ఆధిపత్యం కొనసాగిస్తున్న రోజులవి, అలాంటి రోజుల్లో గుంటూరు ప్రాంతం నుంచి కొన్ని అగ్రవర్ణ కుటుంబాలు అనంతపురం జిల్లాలోని మరూరు గ్రామానికి వలస వచ్చాయి. వారు వస్తూ తమ పనులు చేయించుకు నేందుకు కొంత మంది దళితులను వెంట బెట్టుకొని వచ్చారని స్థానికుల కథనం. గ్రామ పెద్దల కథనం మేరకు గుంటూరు నుంచి వచ్చిన వారిలో ఒక దళిత కుటుంబానికి చెందినవాడే కదరయ్య. తన తాత, తండ్రి మరూరుల బానిసత్యంలో మగ్గిపోయారు. మరూరులో పుట్టి పెరిగిన చిన్న కదరయ్య బాల్యం నుంచే భిన్నమైన ఆలోచనా ధోరణి కలిగి ఉండేవారు. పన్నెండేళ్ళ ప్రాయంలోనే అల్లరి చిల్లరిగా తిరిగేవారు. ఒక రోజు ఈ విషయమై తండ్రి మందలించారు. దీనితో చిన్న కదరయ్య ఇల్లు వదలి వెళ్లిపోయాడు. ఒక సిద్ధాంతి పంచన చేరి వేదాలు, పురాణాలను చిన్న వయసులోనే అభ్యసించారు. ఒక రోజు గురువు ఒక రాగిరేకుతో చేసిన తాయెత్తును చిన్న కదరయ్య తొడను చీల్చి భద్రపరిచాడు. ఆయుర్వేదంలో ఆయనది అందెవేసిన చేయి. తాంత్రిక విద్యలను కూడా ఆయన అభ్యసించారు. 14 ఏళ్ళ తరువాత తన గురువుతో కలిసి చిన్న కదరయ్య తిరిగి స్వగ్రా మం చేరుకున్నారు. సిద్ధాంతి తన శిష్యు న్ని స్వగ్రామంలోనే తన తల్లిదండ్రులతో పాటు ఉండమని చెప్పి వెళ్ళిపోయాడు. ఆ రోజు నుం చి చిన్న కదరయ్య ఊళ్లో దళితులను జట్టు గా ఏర్పాటు చేసి విద్య నేర్పడం ప్రారంభిం చారు. ఆకట్టుకునే రూపం, శారీరదారుఢ్యంతో పసుపు వర్ణ ఛాయల ఓ ప్రసన్న ంగా కనిపించే వారు. ఆయన వద్ద ఎప్పుడూ తోడుగా ఉం డేది. చదువులేకపోవడంతో గ్రామంలోని తన తల్లిదండ్రులు, బంధుమి త్రులు అగ్రవ ర్ణాల ఆధిపత్యానికి బలిప శువులు అవుతుంటే చూసి సహించలేకపోయారు. దీనితో బానిస త్వం పైన, కుల వివ క్షపైన చైనత్య శంఖం పూరించారు.

**– కొత్తపల్లి శివయ్య, ప్రతినిధి,**

## శ్రీ మణికంఠ వార్తా కథనానికి స్పందన

శ్రీ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు మ్రొక్కులు తీర్చుకొనే భాగంగా గోవులను దానం చేయడం ఆనవాయితి. దశాబ్ధాల కాలంగా గోవులు ప్రమాదాలకు గురవుతూ, ప్లాస్టిక్ పదార్థాలను తినడంతో అనారోగ్యాలకు పాలవడంతో, గోసంతతి కనుమరుగు అవుతున్న విషయాలపై శ్రీమణికంఠ పత్రికలో 2015 ఫిబ్రవరి, మే, 2015 జూన్– ఆగస్టులలో 'ఖాద్రినరసింహుడి గోవుల సంరక్షణ ఎవరికీ పట్టదా?" అనే వరుస కథనాలు రావడంతో కదిరి ఆర్.డి.ఓ. రాజ శేఖర్ స్పందించి ఆలయ సహాయ కమీషనర్‌తో చర్చించినట్లు శ్రీమణికంఠ ప్రతినిధికి తెలిపారు. కఠారుపల్లిలో గోసంరక్షణశాలను ఏర్పాటు కోసం 2.50 ఎకరాల స్థలాన్ని కేటాయించామన్నారు. ఈ కథనానికి పాఠకులు, ప్రజాసంఘాల వారు హర్షం వ్యక్తంచేశారు.

# గోమాత మహామహిమాన్వితం

'గవా మంగేషు తిష్ఠన్తి భువనాని చతు ర్దశ' అని పెద్ద చెప్పినట్లు వాణీహిరణ్యగర్భులు, లక్ష్మీనారాయణులు, పార్వతీపరమేశ్వరులు, ముప్ప దిమూడు కోట్ల దేవతలు, అష్టరసువులు, ఏకాద శరుద్రుడు, ద్వాదశాదిత్యులు, అశ్వదేవత్తులు, సమస్త మరుత్తులు, నక్షత్ర రాసులు, గంగాది మహా పుణ్యతీర్థాలు, యక్షాది సకల దేవయోని విశేషాలు, సప్తకులపర్వతాలు, సమస్త సముద్రాలు, అశ్వనీ దేవతలు, సనకసనందానాది మునీంద్రులు, వీరి సమాహారేస్వరూపమే గోవు.

అగ్ని, అమృతం, దేవతలు ఈ త్రివేణీ సంగమమే గోమాత–కావున గోప్రదక్షిణము భూప్ర దక్షిణముతో సమానం. బ్రహ్మ సృష్టిలో గోమాత మహామహిమాన్వితం. గోవు కొమ్ములకు కుడి పక్క బ్రహ్మ, ఎడమవైపున విష్ణువు ఉందురు. ఆ కొమ్ముల రెండు వైపులను పూజించేవారికి సత్సాంతానం, సౌభాగ్యం, జ్ఞానమోక్షాలు కలుగు తాయి.

**శ్లో॥ లోకేస్మి మంగళా న్యష్టా గౌర్వుతాశన:**  
**హిరణ్యం సర్పిరౌదిత్య : ఆపో రాజా తథాష్టమ :**  
**లోకంలో విప్రుడు, గోవు, అగ్ని, బంగారం, నేయి, సూర్యుడు, నీరు, మహారాజు అనే ఈ ఎనిమిది మంగళకరాలు, ఈ వరుసలో ఉండుటచే గోమాత కూడ పరమపవిత్రమైనదని స్పష్టమైనది.**

ఈ పంచగవ్యమును తాగటం వల్ల ఎన్నో జన్మల పాపాలు పటాపంచలై పోతాయి. వ్రత సాఫల్యానికి పంచగమ్య ప్రాశనము అతి ముఖ్యమైనది.

**శ్లో ॥ గో, భూ, తిల, హిరణ్యా జ్యవాసో ధాన్య గుడానిచ**  
**రౌప్యం లవణ మిత్యాహు: దశదానా: ప్రకీర్తితా॥**  
**ఈ దశమహాదానాలతో గోదానానికి ప్రప్రథమ స్థానం లభించినది.**

**నమో గోభ్య: శ్రీమతీభ్య: సౌరభ్యేయీభ్యో నమో నమ:॥**  
అంటూ గోవునకు ప్రదక్షిణాలు చేయడం శుభకరాలు.

శ్లో॥ నమో బ్రహ్మణ్యదేవాయగో బ్రాహ్మణహితాయ చ  
**జగద్ధితాయ కృష్ణాయ గోవిందాయ నమో నమ:॥**

అని యుండుటచే గోపూజ చేయుట శ్రీకృష్ణ పరమాత్మను పూజించుట వంటిదే అగును. గోసంపద సమృద్ధిగానున్న దేశం పాడిపంటలతో నిత్యం కళకళలాడును. విరాటరాజనగరంలో గోసమూహం ఎక్కువగా ఉండుటవల్ల సుభిక్షంగా ఉన్నదనట స్పష్టం అదిగో ద్వారక ఆలమంద లవిగో అను తిరుపతి వేంకటకవుల వాక్కు ద్వారకానగర సౌభాగ్యాన్ని తెలుపుతున్నది. గోమాత శ్రీకృష్ణ పరమాత్మకు చాలా ప్రియమైనది.

భూదేవి సస్యశ్యామలముకావలెనన్న గోమాత ముఖ్యసాధ నము మానవుల మనుగడకు గోవు ప్రధాన పాత్ర వహించుచున్నదని అర్థం పయోధరీభూత చతుస్సముద్రాం జుగోప గోరూపధరా మివోర్వీమ్ అని కాళిదాస మహాకవి గోవునకు భూదేవితో సాదృశ్యం చెప్పుట వల్ల భూదేవికి గల క్షమాగుణ సంపద గోదేవికి ఉన్నదని తెలుస్తున్నది. ద్వాపర యుగాంతరమున భూమి గోరూపధారియై తనకు రాబోవు కలిబాధను శ్రీమన్నారాయణునితో మొరపెట్టుకొన్నదని పురాణోక్తి కలదు – తన లేగదూడలకు ఇవ్వవలసిన పాలను మానవుల శిశువులకిచ్చి సంరక్షించునట్టి మహాత్యాగ మూర్తి గోవు. గోక్షీరంబాలా మృతం గదా!

గోవు విష్ణుస్వరూపం. గోపూజ చేసిన వారికి విష్ణుపూజా ఫలితం లభిస్తుంది. ఆవులను సందర్శించుటచేతను, స్పృశించుటచేతను గృహస్తులు సమస్త పాతకాలు పోగొట్టుకొని ముక్తి పొందుదురు. గోసంరక్షణకై ప్రాణదానం చేసేవారు స్వర్గానికి పోతారు. గోదానం చేయటం వల్ల పూర్వపర వంశీయులు ఏడు తరాలవారు ఉద్ధరింపబడుతున్నారు.

గోవులను మన కుటుంబ సభ్యులతో సమానంగా సంభావింపవలెను. అన్నసమృద్ధికి, బలైశ్వరాభివృద్ధికి, రూపసౌందర్యాలకు గోవులు మూల కారణాలు. ధర్మార్థపరిరక్షణకు గోధనము ఎంతో అవసరం.

*– శ్రీకాంత్ కోడూరు, సహసంపాదకులు, శ్రీమణికంఠ*

"శ్రీమణికంఠ పత్రిక" ప్రథమవార్షికోత్సవ శుభాకాంక్షలు ...
స్వర్గీయ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారి
6వ వర్ధంతి సందర్భంగా
ఆయన ఆత్మకు శాంతి
చేకూర్చాలని ప్రార్థిస్తూ...



ఉంట్ల మహేష్ రెడ్డి
మదనగోపాల్ విద్యాసంస్థ, వ్యవస్థాపకులు
ఉంట్ల అన్నపూర్ణ
ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షురాలు, ఓడిసి.

"శ్రీమణికంఠ పత్రిక" ప్రథమవార్షికోత్సవ శుభాకాంక్షలు ...
స్వర్గీయ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారి
6వ వర్ధంతి సందర్భంగా
ఆయన ఆత్మకు
శాంతి చేకూర్చాలని
ప్రార్థిస్తూ...


యర్రమనేని మధుసూధన్ నాయుడు,
(టి. కుంట్లపల్లి)
సింగిల్ విండో వైస్‌ప్రెసిడెంట్
ఓ.డి.చెరువు మండలం.

"శ్రీమణికంఠ పత్రిక" ప్రథమవార్షికోత్సవ శుభాకాంక్షలు ...

రవి కెమికల్స్ & సీడ్స్ కమ్యూనికేషన్స్
ప్రో॥ టి. రవీంద్రారెడ్డి,
మెయిన్‌రోడ్, ఓ.డి.చెరువు.
ఫోన్ : 08494-258959,
సెల్: 9441551276

"శ్రీమణికంఠ పత్రిక" ప్రథమవార్షికోత్సవ శుభాకాంక్షలు ...
పవిత్ర జ్యువెలర్స్

పశువైద్యశాల ప్రక్కన, మెయిన్‌రోడ్,
ఓ.డి.చెరువు ప్రో॥ శ్రీరామాచారి,
సెల్: 9441667549, 9491831921

# మతాతీత ఆధ్యాత్మిక పర్వం – మొహర్రం

## అక్టోబరు 15న మొహరం నెలారంభం


నెల్లూరులోని దుర్గమిట్ట చెరువు కట్టమీద మొహర్రం వేడుకలు

దేవుడైన అల్లాహ్ తన భక్తులైన మానవులకు తాను ప్రసాదించిన ధన ప్రాణాలను తన మార్గాన త్యాగంచేయమని, అలాచేసిన ప్రాణత్యాగానికి స్వర్గాన్ని ప్రసాదిస్తానని హామి ఇస్తున్నాడు. ఖుర్ఆన్‌లో ఇలా ఉంది దైవ మార్గంలో వధించబడిన వారిని మృతులనిపిలువకండి. వారు మరణించి ననూ సజీవులే. అలాంటివారిలో ఇమామె హుసేన్ (రజి) గారు.

సమస్త లోకాలను ప్రభువైన అల్లాహ్ మార్గంలో ప్రపంచ శాంతి కోసం తన ప్రానాలను త్యాగంచేశారు. మన ప్రియప్రవక్త హజ్రత్ మొహమ్మద్ (సఅసం) గారి మనవడు, హజ్రత్ అలీ, బీబీ ఫాతిమాల ముద్దుల తనకుడు, ఇమామే హుసైన్ (రజి) మొహరం పదవరోజున అమరులయ్యారు. ఈయన దిగజారిపోతున్న ఇస్లామీయ సంస్కృతిని కాపాడేందుకు వీర స్వర్గమలకరించిన అమరజీవి.

అసలు మొహర్రం పేరు వినగానే సహజంగా ముస్లింలకే కాదు, ముస్లిమేతరులకు సైతం ఇమామ్‌హుసైన్ గుర్తుకు వస్తారు. రుధిరధారలతో ఎర్రబారిని కర్బలామైదానం వారి కళ్లలో మెదులుతుంది. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇమామే హుసైన్ (రజి) పరివారం ఎదర్కొన్న కష్టాలు కడగండ్లు వారి మనసులో కదలాడుతాయి. ఆనాది నుండి ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న ఈ మొహర్రం పదవ రోజున (అఘూరకు) చారిత్రిక ప్రాధాన్యం కూడా ఉంది.

సృష్టి ఆరంభం నుండి న్యాయానికి, అన్యాయానికి, ధర్మానికి, అధర్మానికి, మంచికి, చెందుకీ ప్రస్వామ్య పరిరక్షణ కోసం తమ ధనప్రాణాలను సైతం తృణప్రాయంగా భావించి, పణంగా పెట్టి అజరామరులైన వారిలో ప్రప్రథమంగా పేర్కొనదగినవారు ఇమామేహుసేన్ (రజి)

మావన మహోపకారి హజ్రత్ మొహమ్మద్ (సఅసం) పరమపదించిన తర్వాతప్రజాస్వామ్య బద్ధంగా తమ ప్రతినిధులను (ఖలీఫా) ఎన్నుకునేవారు. తొలిప్రజాప్రతినిధిగా హజ్రత్ అబూబక్ర్ సిద్దిఖ్ (రజి) ఎన్నికయ్యారు. ఆతర్వాత వరుసగా హజ్రత్ ఉమర్, హజ్రత్ ఉస్మాన్, హజ్రత్ అలీ(రజి) ఖలీఫాలుగా ఎన్నికయ్యారు.

ఖుల్సా–ఎ–రాషిదీన్ (నలుగురు ఉత్తమ ఖలీఫాలుగా ఉన్నకాలంలో ప్రజలు సుభిక్షంగా, సుఖంగా ఉండేవారు. ధర్మం నాలుగు పాదాలనడయాడింది. సామాజిక, సాంఘిక, ఆర్థిక రాజకీయ, వ్యాపారరంగాలలో రాజ్యం అన్నివి ధాల అభివృద్ధి సాధించింది.

నాల్గవ ఖలీఫాహజ్రత్ అలీగారి మరణం తర్వాత హజ్రత్ అమీర్ మావియా (రజి) ఇస్లామీయా సామ్రాజ్యానికి ప్రజాప్రతినిధి అయ్యారు. వారి రాజధాని డమాస్కస్‌లో ఉండేది.వారి అవసాన దశలో తనకుమారుడైన యజీద్‌ను ఇస్లాం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగాను ధర్మశాస్త్రానికి విరుద్ధంగానూ ఇస్లామ్ రాజ్యాధి నేతగా నియమించి కన్నుమూశారు.

దుష్టుడైన యజీద్‌నుప్రజలు విధిలేని పరిస్థితుల్లో తమ ప్రతినిధిగా గుర్తించారు. ఇస్లాం ధర్మరక్షణే ధ్యేయంగా పెట్టుకొన్న ఇమామ్ హుసేన్ గారిని లొంగదీయాలని సర్వప్రయత్నాలు చేశాడు.

యజీద్, తన అధికారాన్ని అనేక విధాలుగా వినియోగించాడు. యాజీద్ కోరికను తిరస్కరించి, ఇమామెహుసేన్ మదీనా వదలి మక్కా నగరం వెళ్లిపోయారు.

యజీద్ ప్రవర్తన ప్రతి నిత్యం అక్కడ ప్రజస్వామ్యవాదులకు నచ్చలేదు. ఈ ప్రస్వామ్య ఉద్యమానికి నాయకత్వం స్వీకరించవసిందిగా ఇమామె హుసైన్ (రజి) గారికి కుఫా ప్రజలు ఆహ్వానిస్తూ వందలాది ఉత్తరాలు పంపారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజధాని కుఫాకు బయలుదేరారు.

ఈ విషయం తెలుసుకున్న యజీద్ రాజు, ఇమామే హుసైన్ (రజి) గారు రాజధాని చేరితే తన అధికారానికి ముప్పు వస్తుందని గ్రహించి ఆయన్ని మధ్యలోనే అడ్డుకునేందుకు ఓ పెద్ద సైన్యా న్ని పంపాడు. మార్గమధ్యంలో కర్బలా అనే చోట యజీద్ సైన్యంఇమాం పరివారానికి ఎదురైంది. యజీద్‌ను రాజుగా గుర్తించమని సైన్యాధిపతిని ఇమామే హుసేన్ (రజి)కు అల్టిమేటమ్ ఇచ్చాడు. కాని ఇమామే హుసేన్ (రజి) ఎంతో ప్రశాంత చిత్తంతో నేను చర్చల కోసం వస్తున్నాను. నన్ను రాజధాని కుఫాకు పోనివ్వమన్నారు. (ఇస్లాం ధర్మ ప్రకారం ఏ సమస్యకైనా చర్చలు, సంప్రదింపులే పరిష్కారమార్గాలు) కాబట్టి ఇమామే హుసేన్ (రజి) ఆ మార్గాన్నే ఎంచుకున్నారు. కాని సైన్యాధిపతి ఇమాం మాటల్ని పట్టించుకోకుండా యజీద్‌ను రాజుగా స్వీకరించటమో, లేక యుద్ధమోతేల్చు కోమన్నాడు.


అనంతపురం జిల్లా గూగూడు మండలంలో ప్రతి ఏటా కుళ్ళాయిస్వామి మొహర్రం వేడుకలు

అప్పుడు ఆశయసాధన కోసం ప్రాణత్యాగానికైన సిద్దమేనని దౌర్జన్యపరుల ముందు తలవంచుకున్నారు. ఇమామే హుసైన్ దీంతో వెంటనే ఇరువర్గాల మధ్య భీకర సంగ్రామం మొదలైంది. చూస్తూ చూస్తునే రోజులు దొర్లిపోతున్నాయి. కర్బలామైదానం రక్తంతో ఎర్రబారింది. ఇమాం పరివారం శత్రుమూకలను చీల్చి చెండాడుతోంది. కేవలం న్యాయం, ధర్మాల కోసమని, ధర్మసంస్థాపన కోసం సాగే ఈ సంగ్రామంలో ద్విగుణీకృత ఉత్సాహంతో శత్రువులను చెండాడుతున్నారు. కాని రోజులు గడుస్తున్న కొద్ది ఆకలి, దప్పులతో వారి హృదయాలు తల్లడిల్లిపోయాయి. ఒక్కొకరే అమరులవుతున్నారు. చివరికి ఏకాకిగా మిగిలారు ఇమామే హుసేన్ . అటు శత్రుసైన్యం వలే సంఖ్యలో వుంది. ఇటు ఇమామే హుసేన్ ఒక్కరే మిగిలారు. ఎంతోమంది శత్రుసైన్యాన్ని నేలకూల్చారు.

ఆరోజు శుక్రవారం సూర్యుడు పడమట దిక్కుకు వాలిపోయాడు నమాజ్ (ప్రార్థన) సమయంలో దాటిపోతుంది అప్పుడు ఇమామ్ ముసైన్ శుత్రువులతో తనకు కొన్ని నిమిషాలు ప్రార్థన చేసుకునే అవకాశమివ్వమని అనుమతి తీసుకొని నమాజ్‌లో నిమగ్నమయ్యారు. నమాజ్‌కు అవకాశమిచ్చిన ఆ శత్రుమూకలు ఇమామే హుసైన్ సజ్దా (సాష్టాంగనమస్కారం) నుండి లేస్తే తమకు నూకలు చెల్లుతాయని భావించి వారిని అదే స్థితిలో బాణంతో పొడిచి చంపారు. (ఇన్నలిల్లాహవిన్న ఇలైహి రాజీవూన్)

వేల సంఖ్యలో ఉన్న ఓ గొప్ప సైన్యం పదుల సంఖ్యలో వున్న ఓ చిన్న పరివారాన్ని అనేక రోజులు యుద్ధంచేసి ఓడించిన ఘనకార్యానికి సంతోషంగా చిందుతొక్కారు. అవినీతిపరులకు దౌర్జన్యపరులకు సింహస్వప్నమైన హజ్రత్ ఇమామే హుస్సేన్ (రజి) దేహంనుండి తలను చేతులను ఖండించి బాణాలకు బరిశలకు తగిలించుకొని ఎగిరారు. ప్రజాస్వామ్యం మహత్తర విలువల కోసం ప్రాణాలే ఫణంగా పెట్టిన త్యాగమూర్తి ఇమామే హుసైన్ (రజి) ఆ మహనీయుని కార్యనిర్వహణ శూరత్వం చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోయింది. ఈసమస్త విశ్వానికి ఒక కర్తఉన్నాడు. అతడే దానికి ప్రభువు, స్వామి, పరిపాలకుడును. సకల చరాచరాలన్నీ ఆయనవే. ఏదీ మనదికాదు. అల్లాహ్ అభీష్టం ప్రకారం విధినిర్వహణలలో ఆయన మార్గంలో ప్రాణాలు త్యాగం చేయవలసివచ్చినా అది మనం మనకు చేసుకున్న మహోపకారమే కాని మరేమీకాదు.

ఆతాగ్యమే మహనీయ మహ్మద్ ప్రవక్త మనుమడు ఇమామే హుసేన్ (రజి) మొహరం పదవతేదీన అందజేశాడు. నిజానికి అల్లాహ్ తనదాసులైన విశ్వాసుల నుండి వారి ప్రాణాలను వారి సంపదలను స్వర్గానికి బదులుగా కొనివేసుకున్నాడు. (9:111) దైవ మార్గంలో (షాహీద్ అయిన) వధింపబడినవారిని మృతులని పిలువకండి. వారు మరణించినా సజీవులే అంటున్నాడు అల్లాహ్.

ఇస్లామీయా శాసవాంగపు పునాదిరాళ్లు ఊగిసలాడుచునన సమయాన, ఒక మహోన్నత సంప్రదాయానికి జీవంపోసిన త్యాగధనుడు ఇమామే హుసేన్, సమాజంలో శాంతిని సామరస్యాన్ని నూతనోత్తేజాన్ని రేకెతిస్తుంది. మొహరం, అవినీతి అక్రమాలు, దుర్మార్గాలు, దౌర్జన్యాలు సమాజం నుండి పారద్రోలాలని అందరికి పిలుపునిస్తుంది మొహర్రం. మహప్రవక్త సంప్రదాయాలను రక్షించాలని ఉద్బోదిస్తుంది మొహర్రం.

– పచ్చార్ల ఆంజినేయులు నాయుడు

"శ్రీమణికంఠ పత్రిక" ప్రథమవార్షికోత్సవ శుభాకాంక్షలు ...

స్వర్గీయ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారి
6వ వర్ధంతి సందర్భంగా
ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుతూ...
నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు, వినాయకచవితి, బక్రీద్, దసరా, దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతూ....

అత్తార్ చాంద్‌బాషు
ఎమ్మెల్యే,
కదిరి నియోజకవర్గం

"శ్రీమణికంఠ పత్రిక" ప్రథమవార్షికోత్సవ శుభాకాంక్షలు ...
స్వర్గీయ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గా

6వ వర్ధంతి సందర్భంగా
ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుతూ...

నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు, వినాయకచవితి, బక్రీద్, దసరా, దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతూ....
కడపల మోహన్‌రెడ్డి
మాజీ శాసనసభ్యులు


అన్ని రకాలచిన్న పిల్లలవైద్యసేవలకు అందరికీ అందుబాటులో...
రిషిత చిన్నపిల్లల ఆసుపత్రి
డా॥ సి.వి. మదన్‌కుమార్ M.B.B.S., D.C.H.,

మా హాస్పిటల్ ప్రత్యేకతలు:

"శ్రీమణికంఠ పత్రిక" ప్రథమవార్షికోత్సవ శుభాకాంక్షలు ...
చిన్నపిల్లల ఆసుపత్రిలో
20 పడకల ప్రత్యేక
సదుపాయము
కోర్టు రోడ్, కదిరి – 515 591,
ఫోన్ : 08494-221113, 9550315503

డా॥ సి.వి. మదన్‌కుమార్
M.B.B.S., D.C.H.

శ్రీ మణికంఠ
త్రైమాసిక పత్రిక

SRI MANIKANTA
QUARTERLY

Sep - Nov - 2015
సెప్టెంబర్ - నవంబర్ - 2015



# విజయదశమి

## అక్టోబరు 13 నుండి శరన్నవరాత్రులు ప్రారంభం

మొదటి పేజి తరువాయి...

ఈ శరన్నవరాత్రులు పది రోజుల్లో శివాలయములు, భూలోక కైలాసాల్లాగ కళకళలాడుతుంటాయి. దేవి ఆలయాన్నీ, పూజలు, యాగాలు, పారాయణాలు, అభిషేకాలు, అలంకారాలు, ప్రసాదాలు, ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యుద్దీపాలంకణలు, వీటిన్నింటితో శ్రీ నగరాలవుతాయి. ప్రతి క్షణమూ, ప్రతి అంగుళము దేవీ వైభవంతో పులకరించిపోతుంటాయి. ఈ రోజుల్లో మన పూజలందుకొనే అమ్మవారు సామాన్యురాలు కాదు. మన అమ్మలను కన్న అమ్మ ముగ్గురమ్మలైన సరస్వతి, లక్ష్మీపార్వతులకు మూలమైన అమ్మ... చాలా పెద్దమ్మ. సృష్టి స్థితి లయకారులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ముగ్గురూ ఈ తల్లి అనుగ్రహంతోనే తమ తమ కర్తవ్యాలను నిర్వహించగలుగుతున్నారు.

కరుణకు మరోపేరు అమ్మ భక్తి. ప్రేమ ఎక్కడుంటాయో అమ్మ అక్కడ ఉంటుంది. ఒక్కరోజైనా మనసారా అమ్మను ధ్యానిస్తే చాలు. ఆ తల్లి వరాలు కురిపిస్తుంది. నవరాత్రి ఉత్సవాన్ని జరపాలని సాక్షాత్ కృష్ణ పరమాత్మ ధర్మరాజుకు ఉపదేశించాడు. విజయసిద్ధి కోసం విజయదశమి నాడు శమీపూజ చేస్తాం. శమి అంటే జమ్మి, పాండవులు అజ్ఞాతవాస కాలంలో తమ ఆయుధాలను జమ్మి చెట్టుపై దాచుకొన్నారు. శమికి పాపాలను నశింపజేసే శక్తి, శత్రువులను సంహరించే శక్తి ఉన్నాయని నమ్మకం.

'నవరాత్రులు' చేసుకోవడానికి ఓ కారణం ఉన్నది. 'రాత్రి' అంటే చీకటితో కూడుకుంది. చీకటి నుంచి ఈ ఉపాసనల ద్వారా నవత్వానికి అంటే జ్ఞానంవైపు నడిపిస్తాయి. కాబట్టి 'నవరాత్రులు' చేసుకుంటున్నాం. నవరాత్రులలో రాత్రివేళ దేవీ ఆరాధనకు నిషేధం లేదు. గురువు ఉపదేశం పొందిన వారు పూజలు నిర్వహించవచ్చు.

ఈ నవరాత్రులలో కలశపూజ, కుమారిపూజ, సహస్రనామావళి ఎంతో ముఖ్యమైనవి. అమ్మవారిని త్రికరణశుద్ధిగా ధ్యానించాలి. పైన ఉదహరించిన పూజలే కాక, శ్రీచక్రార్చన, పంచదశి, షోడశ మంత్రాలు భక్తితో ఆచరిస్తారు.

నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజులు కాని (ఆర్షోత్సవం) అయిదు రోజులు కాని (ఇంద్రోత్సవం) మూడు రోజులు కాని (శైవోత్సవం) సేవిస్తే,. ఆ జగజ్జనని తన చల్లని చూపులతో మనల్ని కాపాడుతుందనడంలో సందేహం లేదు. మహాశక్తిని ఒకే రోజు పూజిస్తే బ్రహ్మత్వం సిద్ధిస్తుంది. మూడు రోజుల పాటు సేవిస్తే రోగాలు తొలగిపోయి ఆరోగ్యం చేకూరుతుంది. (శైవం) ఐదు రోజులు సేవిస్తే కరువు కాటకములు పోయి దేశం సుభిక్షంగా ఉంటుంది. దీనిని ఇంద్రమం టారు. ఏడు రోజులు పూజిస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. (అర్షం) తొమ్మిది రోజులు అర్చిస్తే ఏ మాత్రం లోటు ఉండదు ఇది వైష్ణవం.

మన రాష్ట్రంలో మొదటి మూడు రోజులు దుర్గాపూజ ద్వారా అరిషడ్వర్గాలను అంతరింప చేసుకొని తర్వాత మూడు రోజులు లక్ష్మీపూజ ద్వారా సుగుణ సంపదలను పొంది, చివరి మూడు రోజులు సరస్వతి పూజ ద్వారా జ్ఞానం లభిస్తుంది. ఈ జ్ఞానమే ఆధ్యాత్మిక జ్ఞానం, తల్లి జగత్ కల్పవల్లి ఏ పేరున పిలిచినా పలుకుతుంది.

మన ఆలయాలలో ఈ నవరాత్రులు పది రోజులు అమ్మవారిని చక్కగా అలంకరిస్తారు. పూల మధ్య, నగలతో పసుపు కుంకుమలతో, నూతన పట్టు వస్త్రాలతో అమ్మ దర్శిమిస్తారు. అక్టోబరు శర్నవరాత్రులు ప్రారంభం రోజున దేవి బాలాత్రిపుర సుందరిగా దర్శనమిస్తుంది. మహాలక్ష్మి రూపంలో అక్టోబరు 14న 2 ఏనుగులు అభిషేకిస్తున్నట్లుగా, ధనాన్ని ఘటాలతో కుమ్మరిస్తున్నట్లు అలంకరింపబడుతుంది.

పది చేతులు, పది ఆయుధాలు ఐదు ముఖాలతో నాల్గువేదముల తల్లిగా శుద్ధస్పటికంలాగ, పద్మాన్ని చేత ధరించిన గాయత్రీమాత అలంకారాన్ని, 15వ తేదీన పూజారులు అమ్మను తీర్చిదిద్దుతారు. 16వ తేదీన అన్నపూర్ణదేవి అలంకారముతో భక్తులకు దర్శనమిస్తుంది. ఆమె చేతులలో వరద, అభయ హస్తాలు కాక వంటపాత్ర, వడ్డించే గరిటె కానవస్తాయి. 17వ తేదీన భక్తులకు సరస్వతి మాతగా ఒక చేత వీణ, వేరొక చేత చిలుక, మరో చేతిలో పుస్తకం. ఇంకో చేతిలో అక్షరమాలతో మనసు ఆశీర్వదిస్తూ దర్శమిస్తుంది. 18వ తేదీన శ్రీ లలితా త్రిపుర సుందరిగా ఒక చేత అభయమిస్తూ, వేరే చేతిలో ధనస్సును పట్టుకొని శోభిస్తుంది. 19వ తేదీన కాళికారూపంలో నాలుకను బయటకు తెరిచి చూపుతూ రౌద్రాన్ని ప్రదర్శిస్తుంది.

దుర్గాదేవి అవతారాన్ని 20వ తేదీన ఆలయాల్లో దర్శింపజేస్తారు. పులిమీద ఆశీసురాలైన శంఖ చక్రాలను, పద్మాన్ని, ధనుర్బాణాలను ధరించి, సర్వులకు ఉపకారం చేసే స్వభావం కలదిగా కానవస్తుంది. 21వ తేదీన అలంకారం మహిషాసురమర్దిని అవతారం. దున్నపోతు స్వభావం మహిషాసురుడు, కామక్రోధాలు అజ్ఞాన అహంకారాలు హద్దుమీరిన మహిషాసురుని సంహరిచింది. అమ్మను ' జయ జయహే ! మహిషాసుర మర్ధిని రమ్యక వర్ధిని శైలసుతే' అనే మకుటంతో భక్తులు స్తుతిస్తారు. ఈ రోజున పూజానంతరం దేవికి పేలాలను నైవేద్యం పెడతారు. ఆయుధ పూజ ఈ రోజు ప్రత్యేకత. ఈ రోజు తమ పుస్తకాలు, విద్యాసామాగ్రిని దేవి ముందు ఉంచి విద్యార్థులు దేవిని పూజిస్తారు.

విజయదశమి నాటి అమ్మవారి అలంకారం రాజరాజేశ్వరి. రాజులకు రాజు రాజరాజు. పరమ శాంత స్వరూపంతో చిరునవ్వులు చిందిస్తూ చెరుకుగదను చేతిలో ధరించి అభయముద్రతో దర్శనమిస్తుంది. 'విజయదశమి' రోజు శ్రీ రాముడు రావణుని సంహరించాడని విశ్వాసం. అర్జునుడు జమ్మిచెట్టుపై దాచిన ఆయుధాలు తీయించి కౌరవ వీరులను ఓడించాలని మహాభారత విరాటపర్వ ఉదంతం. విజయదశమి శమీపూజ విదితమే.

దసరా పండుగల్లో పెట్టే బొమ్మలకొలుపువలో ఆధ్యాత్మికతతో పాటు వృత్తి నైపుణ్యం కళాపోషణ. అందం కూడా అల్లుకుని ఉన్నాయి. బొమ్మల కొలువులో దేవతల బొమ్మలతో పాటు, జాతీయ నాయకుల బొమ్మలు, సామాజిక అభివృద్ధిని సూచించే లౌకిక విషయాలను తెలిపే బొమ్మలు కూడా చోటు చేసుకుంటాయి.

ఈ శరన్నవరాత్రులలో బుక్కాలు జల్లుకోవడం, పగటి వేటగాళ్ళు, బండి దేముళ్ళు, పులివేషాలు, కోలాటాలు, బొమ్మల కొలువులు వంటివన్నీ తిలకించే అవకాశం లభిస్తుంది.

'అయ్యవారికి చాలు అయిదు వరహాలు, పిల్లవాళ్ళకు చాలు పప్పు బెల్లాలు' అంటూ బెల్లం శనగపప్పు కలబోసుకు తింటూ, కేరింతలు కొట్టే బడిపిల్లలు, వారి వెంట కండువాలు సవరించుకుంటూ బడిపంతుళ్ళూ, ఊరేగే ముచ్చటైన దృశ్యాలూ, క్రమంగా తీపి జ్ఞాపకాలుగా మిగిలిపోతున్నాయి. పచ్చని చేలగట్ల వెంబడి చెంగున వర్ణించే వెలుగు పండుగ దసరా సైతం పల్లెల నుంచి పట్నాలకు వలస వచ్చేయడంతో దాని ముఖచిత్రం మారిపోయింది. ప్రాశస్త్యం మాత్రం మిగిలే ఉంది.

ఈ పండుగ సమయంలో సువాసినీ పూజలందుకోవడం ఆ తల్లికి సంతోషం. కుమారీ పూజలోని ఔచిత్యం చాలా విశేషమైంది. మూడు సంవత్సరాల నుంచి ఎనిమిది సంవత్సరాల బాలికలను స్నానములు చేయించి, నూతన వస్త్రములు ఒసంగి, తాంబూలములనిచ్చి పూజించాలంటారు. అమ్మాయిని దేవికి ప్రతి రూపంగా భావించి కుమారీ పూజల చేస్తారు

తెలంగాణా ప్రాంతంలో బతుకమ్మ పేర దసరా ఉత్సవాలను అమితోత్సాహంతో జరుపుకుంటారు. బ్రతుకును ప్రసాదించే అమ్మ బతుకమ్మ. ఇందులో ప్రధానమైనది గౌరీ పూజ. బతుకమ్మ అనే ఆడపడుచు పేరు మీదుగా ఈ పండుగ జరుపుతున్న గౌరీ దేవీ పండుగే ఈ బతుకమ్మ పండుగను విశ్వాసం ఉంది.

భాద్రపద అమావాస్య నుంచి ఆశ్వీయుజ శుద్ధ అష్టమి వరకు ప్రతి రోజు చీకటి పడిన పిదప బతుకమ్మను పూజించి, వలయాకారంగా తిరుగుతూ పాటలు పాడుకుంటారు. 9వ రోజున జలాశయాల్లో నిమజ్జనం చేస్తారు.

ఉత్తర భారతదేశంలో దసరాకి రామలీల ఉత్సవాలు జరుగుతాయి. పదవరోజున జరిగే రావణ సంహార ఉత్సవం తిలకించేందుకు వేలాది ప్రజలు వస్తారు. కలకత్తాలో దసరా ఉత్సవాలు చాలా శోభాయమానంగా నిర్వహిస్తున్నారు. గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లలో దసరా ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం నేటికీ ఆనవాయితీగా వస్తోంది.

ఇక ఆంధ్రరాష్ట్రంలో విజయవాడ కనకదుర్గ ఆలయంలో, ప్రొద్దుటూరు కన్యకా పరమేశ్వరి ఆలయాలలో జరిగే పూజలు అలంకారములు, ఉత్సవాలు, ఊరేగింపులు వర్ణనాతీతం. ఈ పండుగను మనకు విహితమైన రీతిలో జరుపుకొని, ఆ 'అమ్మలగన్న అమ్మ, ముగ్గురమ్మల మూలపుట్మ' అనుగ్రహానికి పాత్రులవుదాం.

– శ్రీకాంత్ కోడూరు, సహ సంపాదకులు

"శ్రీమణికంఠ పత్రిక" ప్రథమవార్షికోత్సవ శుభాకాంక్షలు ...



రాష్ట్ర ఐటి & సమాచార , మైనార్టీ శాఖా మాత్యులు,
డా।। పల్లెరఘునాథరెడ్డిగారికి
జన్మదిన శుభాకాంక్షలు....మరియు
మండల ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు,
అభిమానులకు, వినాయకచవితి, బక్రీద్, దసరా,
దీపావళి పర్వదిన శుభాకాంక్షలు...



శుభాకాంక్షలతో...మీ...
పిట్టా ఓబుళరెడ్డి,
జెడ్.పి. సభ్యులు,
ఓ.డి.సి. మండలం.



"శ్రీమణికంఠ పత్రిక" ప్రథమవార్షికోత్సవ శుభాకాంక్షలు ...



మండల ప్రజలకు, వినాయకచవితి,
బక్రీద్, దసరా, దీపావళి పర్వదిన
శుభాకాంక్షలు తెలుపుతూ....
కుర్లి రామిరెడ్డి
రాయలసీమ హక్కుల పోరాటనిర్వాహకులు
ఓ.డి.చెరువు పోస్టు & మండలం,
అనంతపురం జిల్లా, సెల్ :9441412877

"శ్రీమణికంఠ పత్రిక" ప్రథమవార్షికోత్సవ శుభాకాంక్షలు ...



రాష్ట్ర ఐటి & సమాచార ,మైనార్టీ శాఖా మాత్యులు,
డా।। పల్లెరఘునాథరెడ్డిగారికి జన్మదిన శుభాకాంక్షలు...



ఇడగొట్టు వెంకటరమణ,
టిడిపి మండల
బిసి సెల్ ప్రధానకార్యదర్శి
రామిరెడ్డిపల్లి, ఓ.డి.సి. మం।।



ఇడగొట్టు వైదేహి,
టిడిపి మండల మహిళా
అధ్యక్షురాలు,
(గాజుకుంట్లపల్లి)
ఓ.డి.సి.

"శ్రీమణికంఠ పత్రిక" ప్రథమవార్షికోత్సవ శుభాకాంక్షలు ...



మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ
వర్ధంతి (అక్టోబర్ 31) సందర్భంగా
శ్రద్ధాంజలి... మరియు

రాహుల్ గాంధి జులై 24న జిల్లా పర్యటనలో భాగంగా
ఓడిచెరువు పాదయాత్ర విజయవంతంతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ
శ్రేణులకు ఒక ఔషధంలా శక్తినిచ్చినందుకు సంతోషిస్తూ...

జిల్లా ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు,
అభిమానులకు, వినాయకచవితి,
బక్రీద్, దసరా, దీపావళి పర్వదిన
శుభాకాంక్షలు తెలుపుతూ....
మీ...
కోటా సత్యం,
డి.సి.సి. అధ్యక్షులు, అనంతపురమ



"శ్రీమణికంఠ పత్రిక" ప్రథమవార్షికోత్సవ శుభాకాంక్షలు ...

AMMAODI
కనిపించే దేవత అమ్మ

అమ్మ ఒడి ప్లే స్కూల్

చిరుప్రాయంనుంచే మీ చిన్నారులలో దాగివున్న అపారమైన ప్రతిభాపాటవాలను గుర్తించి,
వాటిని మెరుగుపరుచుటకు తగిన వాతావరణాన్ని కల్పిస్తూ భావిభారత విజ్ఞానవంతులుగా తీర్చిదిద్ది
ఉన్నత శిఖరాలకు చేర్చాలనే లక్ష్యంగా ప్రారంభించినదే మా, మీ అమ్మ ఒడి ప్లే స్కూల్.
ప్లే క్లాసెస్, నర్సరీ, ఎల్.కే.జి., ప్రీ యు.కే.జి., యు.కె.జి., 1వ తరగతి వరకు పూర్తిస్థాయి ప్లే మెటీరియల్స్
& యాక్టివిటి బేస్డ్ పాఠాలతో మంచి క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించడమే మా ధ్యేయం.

పాత అమ్మస్కూల్ ప్రక్కన,
దేవళం బజార్, కదిరి.
కరస్పాండెంట్:
అమ్మఒడి ప్లేస్కూల్

# దీపావళి... జ్ఞానదీపం



## నవంబర్ 10న నరక చతుర్దశి

నరకుడు వరగర్వంతో విర్రవీగాడు. దేవతల్ని హింసించాడు. మహర్షుల్ని అవమానించాడు. యజ్ఞయాగాలకు విఘ్నం కలిగించాడు. ముల్లోకాలూ కృష్ణపరమాత్మకు మొరపెట్టుకున్నాయి. సత్యాపతి సమరశంఖం పూరించాడు. సత్యాదేవి ధనుర్బాణాలు ధరించింది. నరకుడు నేలకూలాడు.

**దీపం కుర్యాత్ ! దీపం కుర్యాత్ !**

దీపాలు వెలిగించండి, దీపాలు వెలిగించండి... అంటూ దేవతలు ఘోషించారు. మహర్షులు ఆదేశించారు. సామాన్యులు శిరసావహించారు. అది చీకటిని గెలిచిన ఆనందం. వెలుతురును ఆస్వాదిస్తున్న ఆనందం. సత్యాదేవి గెలిచింది. అంటే, సత్యం గెలిచింది. సత్యరూపమైన వెలుతురు గెలిచింది. నరకుడు ( నరకానికి అర్థం చీకటి) ఓడిపోయాడు. అంటే.. చీకటి ఓడిపోయింది. చీకటికి ప్రతీకలైన అహంభావం, అజ్ఞానం, అసురత్వం ఓడిపోయాయి. క్షీరసాగర మథనంలో లక్ష్మీదేవితో పాటూ అగ్ని పుట్టింది. ఆ వెలుతురే జీవకోటికి ఆధారమైన శక్తి. ఆ వెలుగుల పుట్టిన రోజునే దీపావళిగా జరుపుకుంటామనీ, దీప ప్రజ్వలనతో ఆ మహత్కార్యాన్ని తలుచుకుంటామనీ మరో కథనం.

**దీపం జ్యోతి...**

ఒక దీపం వెలిగింది. మరో దీపాన్ని వెలిగించింది. ఆ దీపం ఇంకో దీపాన్ని, ఇంకుఓ దీపం మరింకో దీపాన్ని ! ఎటు చూసినా దీపాలే. ఎటు చూసినా ఆనందమే. 'దీప దేవతా ! నిత్యమై సత్యమై నువ్వు వెలుగుతూనే ఉండాలి. తిమిరంతో సమరంలో మాకు చేదోడుగా నిలవాలి. వెలుగుల బాణమేసి, అజ్ఞానాంధకారాన్ని తరిమికొట్టాలి. చెడు పొడసూపకుండా కాగడాపట్టి పహారా కాయాలి. ఆత్మజ్యోతివై మా మది గదిలోనూ వెలుగులు నింపాలి. ఇది మా ప్రార్థన. దీపం జ్యోతి పరబ్రమ్మ - దీపే సర్వతమోపహం దీపేన సాధ్యతే సర్వం - సంధ్యాదీపం నమోస్తుతే '

సమాజంలో చీకటిని తరిమేయడానికి వీధి దీపం, కుటుంబంలో చీకటిని తొలగించడానికి నట్టింటి దీపం. మనలోని - మనసులోని చీకటిని వదిలించుకోవడానికి జ్ఞాన దీపం. హృదయజ్యోతిని వెలిగించుకోగలిగితే... ప్రపంచమే ఓ దివ్యదీపంలా దర్శనమిస్తుంది. సృష్టికర్త దీపదారియై మనల్ని మంచి దిశగా, మానవతా దిశగా నడిపిస్తున్న ఆధ్యాత్మికానుభూతి కలుగుతుంది.

**శ్రద్ధాదీపం :**

దీపాన్ని వెలిగిస్తున్నప్పుడు.. ఓ జీవితాన్ని వెలిగిస్తున్నంత శ్రద్ధ ఉండాలి. ఆ వెలుగుపూలతో పరమాత్మను అర్చిస్తున్నంత భక్తి నిండాలి. ప్రమిద, ఒత్తి, నూనె... దీపారాధనలో ప్రతీదీ ప్రతీకాత్మకమే. దీపంలో పంచభూతాత్మకమైన సృష్టిని చూస్తాం. నేల, నీరు, నిప్పు, ఆకాశం, గాలి... పంచభూతాలు! మట్టి ప్రమిద భూతత్వానికీ, తైలం జలతత్వానికీ, ప్రజల్వనకు సహకరించే గాలి వాయుతత్వానకి, జ్యోతి అగ్నితత్వానికీ ప్రతీకలు. ఆ మాటకొస్తే మనిషి శరీరమూ పంచభూతాల సమాహారమే కదా !

దీపం దానంతట అదే వెలగదు. ఎవరో ఒకరికి చీకటిని దూరం చేయాలనే తలంపు కలగాలి. అగ్గిపెట్టెను వెతికి తేవాలి. పుల్లను వెలిగించాలి. అప్పుడే దీపం వెలిగేది. వెలుగులు పూసేది. మనిషీ అంతే ! ఎవ రూ పుట్టుకతో మేధావులు కాదు, ఎవరూ పుట్టకతో కుబేరులు కాదు. సంకల్పం ఉండాలి, శ్రమ తోడవ్వాలి, అప్పుడే విజయం వరిస్తుంది.

చీకట్లోనూ మనకు కళ్లుంటాయి. కానీ ఏమీ కనిపించదు. చీకట్లోనూ పరమాత్మ ఉంటాడు. అయినా, మనం చూడలేం. కారనం, ఆ చీకటి పరిసరాల్నే కాదు. మనల్నీ ఆవరించి ఉంటుంది. అక్కడేమీ లేదన్న అజ్ఞానం గుండెలనిండా గూడు కట్టుకుని ఉంటుంది. మన ఉనికి మాత్రమే నిజమన్న అహంకారం రాజ్యమేలుతుంటుంది. మరొకరి ఉనికిని గుర్తించలేని మాయ కమ్మేసి ఉంటుంది. దీపం వెలిగించగానే... కళ్లకు కట్టిన నీకటి గంతలు తొలగిపోతాయి. వెలుగురేఖలు విస్తరిస్తాయి. పరమాత్మ కలడోలేడో అన్న సంశయం తొలగిపోతుంది. నిజమై ఉన్నాడన్న నమ్మకం ఏర్పడుతుంది. ఈ సువిశాల విశ్వంలో మనమెంత, అణువంత అన్న ఎరుక సాధ్యపడుతుంది. అయినా, పరమాత్మ ముందు దీపం వెలిగించేది... కోటి సూర్య ప్రభాతుడైన స్వామికి వెలుగునివ్వడానికి కాదు. మనలోని, లోలోని చీకట్లను తరిమేయమని వేడుకోడానికి. కాలిపోయేది ఒత్తికాదు... మనలోని అహం ! కరిగిపోయేది నూనె కాదు... జీవితం శాశ్వతమన్న భ్రమ!

**పితృదీపం**

ఏ ఆత్మీయలు మరణవార్తో చెప్పాల్సి వచ్చినప్పుడు 'దీపం కొండెక్కింది' అంటుంటాం. ఆత్మదీప స్వరూపమని ఓ నమ్మకం. కాబట్టే, 'తేషాం పితృగణాస్సర్వే నరకాత్ స్వర్గమాప్నుయు:' అంటూ నరక చతుర్దశి రోజున, అలా కొండెక్కిన పితృదేవతల పేర ఒక్కో దీపాన్నీ వెలిగించడం ఆచారం. ఆ దీపాలు పైలోకాల్లోని పెద్దలకు వైకుంఠ మార్గాన్ని చూపుతాయట. వాటిని పితృదీపాలంటారు. ముత్తాత వెలగించిన దీపం తాత, తాత వెలిగించిన దీపం నాన్న, నాన్న వెలిగించిన దీపం మనం, మనం వెలిగించే దీపాలు మన పిల్లలు ! ఏడాదికొక్కసారైనా, మనకో ఉనికినిచ్చిన వ్యక్తుల్ని దీపంలో చూసుకుని స్మరించుకోవడం సంప్రదాయమే కాదు సంస్కారం కూడా.

– *శ్రీకాంత్ కోడూరు, సహసంపాదకులు*

# ఎందరో మహానుభావులు... అందరికి వందనములు

- ➡ సెప్టెంబర్ 5న డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ
- ➡ అక్టోబరు 2న మహాత్మా గాంధిజీ
- ➡ నవంబర్ 14 చాచాజీ నెహ్రూ జయంతి





స్వాతంత్ర్య సాధన కోసం తమ జీవితాన్ని జాతికి అంకితం చేసిన జాతిపిత మహాత్మాగాంధి జయంతి ఏటా అక్టోబర్ 2న భారతీయులు ఘనంగా జరుపుకోవడం భావతరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది. నెహ్రూ, డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతులను గురుపూ జోత్సవం, బాలల దినోత్సవములుగా జరుపుకోవడంవలన వీరి ఆశయాలకు అద్దంపడుతుంది.

**అనంతతో సర్వేపల్లికి అనుబంధం :**

గురువులకు అరాధ్యదైవం, ఆదర్శనీయుడు అయిన డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి రోజైన సెప్టెంబర్ 5న గురుపూజోత్సవం (ఉపాధ్యాయుల దినోత్సవం) నిర్వహిస్తాము. ఉపాధ్యాయుడి స్థాయి నుండి భారత రాష్ట్రపతిగా పనిచేశారు. అలాంటి మహోన్నత వ్యక్తి అనంతపురం జిల్లా కేంద్ర ఆర్ట్స్ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేయడం జిల్లా ప్రజల అదృష్టం. సర్వేపల్లి రాధాకృష్ణ ఆర్ట్స్ కళాశాలలో 1922లో తత్వశాస్త్రం బోధించారు. సెప్టెంబర్ 5న గురుపూజోత్సవం సందర్భంగా ఆర్ట్స్ కళాశాలలో డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ మెమోరియల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లుగా తెలుస్తోంది.

సర్వేపల్లి, నెహ్రూ జయంతులను గురుపూ జోత్సవం, బాలల దినోత్సవాలుగా నిర్వహించు కోవాలని ప్రకటించడం వలన వారి ఆశయాలను భావిత రాలు వారు గుర్తుంచుకోని, ఆ మహానుభావుల బాటలో నడిచేం దుకు ఉపయోగపడుతుందని ఆశిద్దాం.

– **కొత్తపల్లి శివయ్య**

# మీ త్యాగం అనంతం !

**అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవం**



దేశ పరిరక్షణతో పాటు ప్రజల మాన, ప్రాణ రక్షణలో వీరిది ప్రముఖ పాత్ర... అహర్నిశలు మానవసేలో పునీతులై భరతమాత ముద్దుబిడ్డలుగా అనంత చరిత్రలో వారికంటూ ఓ స్థానాన్ని నిలుపుకున్నారు. సామాజిక శాంతి జీవనం కోసం వారు చేసిన త్యాగాలు తలమానికంగా నిలిచాయి. స్వార్థమెరుగ, విరామాన్ని కోరక విధి నిర్వహణలో ప్రాణా లర్పించిన అమర పోలీసుల త్యాగం 'అనంతం'. మీ త్యాగం... మీరు చూపిన మార్గం స్ఫూర్తిదాయంక అంటూ పోలీసు అమరవీరులకు అందరూ సలాం చేస్తున్నారు. అమరులైన పోలీసులను స్మరించుకునేందుకు ప్రతి ఏటా అక్టోబర్ 15 నుంచి 21వ వరకు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఎస్.పి. రాజశేఖర్‌బాబు సూచనల మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్‌లలో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పోలీసు అమరవీరులకు శ్రీమణికంఠ బృందం నివాళులర్పిస్తోంది.

## ర్యాగింగ్ (గేయం)

ప్రభుత్వాలకు పరిరక్షణగా మేల్కొల్పు ! నరరూపరాక్షస ।
రౌడీయిజం । క్రూరులకు మరణ శిక్ష ! ఉరిశిక్ష !
ప॥ ఈవ్‌టీజింగ్ ! విద్రోహ విజృంభణం ।
మదోన్మాదుల ఘాతక కృత్యాల్ !
నరరూప రాక్షస రౌడీయిజం !
క్రూరులకు ! మరణశిక్ష ఉరిశిక్ష ! ॥ఈవ్॥
అ.ప॥ రాగింగ్ రక్కసులకు తీవ్రంగా !
నేరానికి తగ్గట్టు శిక్షించాలి !
అబ్బ! ఇంకెవరు చేయరాదు ?
భయాందోళన భీతి కల్గాలి ! ॥ఈవ్॥
చ॥ ప్రస్తుతం దేశస్థితి దిగజారినది
అత్యాచారాల్ ! అనాచారాల్! అధిగమించె !
మహిళలు, పిల్లలకు రక్షణ లేదు !
ప్రభుత్వాల్ పరిరక్షణకై పాటుపడాలి ! ॥ఈవ్॥

**రచన – మునగలవారిపల్లి రామాంజినేయులు, బి.ఏ., లిట్, (మెహర్‌బాబా ప్రేమికుడు), డి.నెం. 1-67-4 (ఎ) 5, రామకృష్ణా వివేకానంద ధ్యానమందిరం, కదిరి.సెల్: 9963067670**

డిసెంబర్ 21న 'భగవద్గీత జయంతి' సందర్భంగా
శ్రీమణికంఠ ఆధ్యాత్మిక, సామాజిక, త్రైమాసిక పత్రికలో
కదిరి పట్టణానికి చెందిన 'శేష ఆర్ట్స్' శేషాద్రి
'గీత' ఆధ్యాత్మిక సారాంశ వ్యాసాలను ప్రతి సంచికలో చిత్రలేఖనముతో
వచ్చే సంచిక ( 2015 డిసెంబర్ - 2016 ఫిబ్రవరి) నుండి
పాఠకులకు అందించనున్నాము.



ఓం శ్రీ పరమాత్మనేనమ:
త్వమేవ మాతా చపితా త్వమేవ
త్వమేవ బంధుచ్చ సఖా త్వమేవ
త్వమేవ విద్యా ద్రవిణం త్వమేవ
త్వమేవ సర్వం మమ దేవదేవ ॥



"శ్రీమణికంఠ పత్రిక" ప్రథమవార్షికోత్సవ శుభాకాంక్షలు ...

మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ
వర్ధంతి (అక్టోబర్ 31) సందర్భంగా
సి.వి. క్రిష్ణమూర్తి,
M.Com.,L.L.B
కాంగ్రెస్ పార్టీ కదిరి పట్టణ అధ్యక్షులు
అడ్వకేట్ & నోటరి, కోర్టురోడ్,కదిరి.


"శ్రీమణికంఠ పత్రిక" ప్రథమవార్షికోత్సవ శుభాకాంక్షలు ...

మాజీ ప్రధాని
శ్రీమతి ఇందిరాగాంధీ
వర్ధంతి (అక్టోబర్ 31) సందర్భంగా

మణిగే మనోహర్ నాయుడు,
మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి,
ఇనగలూరు, ఓ.డి.చెరువు మండలం.
సెల్: 9652334943

"శ్రీమణికంఠ పత్రిక" ప్రథమవార్షికోత్సవ శుభాకాంక్షలు ...
మాజీ ప్రధాని శ్రీమతి
ఇందిరాగాంధీ


వర్ధంతి (అక్టోబర్ 31)
సందర్భంగా
యర్రమనేని రవీంద్రనాయుడు,
(టి. కుంట్లపల్లి) కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్,
ఓ.డి.చెరువు మండలం.

# సర్వోన్నత ఆచార్యుడు

వివరాలు 4లో...

# సర్వోన్నత ఆచార్యుడు

ఆధునిక భారతదేశపు అత్యుత్తమ పండితాచార్యునిగా, రాజనీతిజ్ఞుడిగా, సాంస్కృతిక తాత్వికునిగా వెలుగొందిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితంలోని ప్రధాన భాగమంతా బోధనతోనే గడిచిపోయింది. ఆంధ్ర, మైసూరు, కలకత్తా విశ్వవిద్యాలయాలలో ఆయన తత్వశాస్త్రాచార్యునిగా గణనీయమైన సేవలు అందించారు. అలాగే ఇంగ్లండ్ ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీలోని మతము – నీతి శాస్త్రాల విభాగంలో కొంత కాలం ప్రొఫెసర్‌గా ఉన్నారు. ఢిల్లీ, బెనారస్ హిందూ విశ్వవిద్యాయాల ఉపపీఠాధిపతిగా కూడా ఆయన విశిష్టమైన భూమికను పోషించారు. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలపై పాశ్చాత్యులకు అవగాహన కల్పించడం ద్వారా డాక్టర్ రాధాకృష్ణన్ అనేక గ్రంథాలను రచించారు. భారతదేశంలో కులరహిత, వర్గరహిత సమాజాన్ని నిర్మించవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఒక తత్వవేత్తగా ప్రపంచ మతాలతో సమన్వయం అయ్యే విధంగా హిందూమతాన్ని ఆధునికరించేందుకు సంకల్పించారు. ఆ సంకల్పానికి బలం చేకూర్చుకునే ప్రయత్నంలో భాగంగా 'ది ఫిలాసఫీ ఆఫ్ ఉపనిషత్స్', 'ఈస్టర్న్ రెలిజియన్స్ అండ్ వెస్టర్న్ థాట్', 'ఈస్ట్ అండ్ వెస్ట్, సమ్ రిఫ్లెక్షన్స్' అనే పుస్తకాలు రాశారు.

భార్య శివకాయమ్మ చరమాంకం వరకు దాదాపు 50 ఏళ్ళ పాటు ఆమె నుంచి ప్రేరణను, ఆధ్యాత్మిక వికాసాన్ని పొందారు. నిస్వార్ధానికి, భౌతిక శరీరం మీద మానసిక విజయానికి ప్రతీకగా ఆమె తనకు ప్రతి రోజూ ఒక కథానాయికగా కనిపించేదని రాధా కృష్ణన్ రాసుకున్నారు. 'రెలిజియన్ అండ్ సొసైటీ' అనే తన పుస్తకాన్ని భార్యకు అంకితం ఇచ్చారు.

డాక్టర్ రాధాకృష్ణన్ 1946లో భారతదేశం తరపున యునెస్కోకు ప్రాతినిధ్యం వహించారు. తర్వాత మూడేళ్ళకు రష్యాకు తొలి భారతీయ రాయబారిగా నియమితులయ్యారు. తర్వాత 1952లో భారతదేశానికి ఉపరాష్ట్రపతి అయ్యారు. 1962లో రాష్ట్రపతి అయ్యారు. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రత్యక్షం గా పాల్గొనకపో యినప్పటికీ, స్వాత ంత్ర్యానంతర భారతదేశపు రాజకీయాలలో కీలక పాత్రను పోషించారు. 'భారతరత్న' సహా అనేక ప్రతిష్టాత్మ కమైన అవార్డులను పొందారు. ' రాధాకృష్ణన్ బక్కపలుచని శరీరంలో ఒక గొప్ప ఆత్మ మందిరం కట్టుకుని ఉంది. అది మనం గౌరవించే, ఆరాధించే, ఆఖరికి పూజించే ఆత్మ కూడా.' అని నోబెల్ బహుమతి గ్రహీత సి.వి.రామన్ ఎంతో అందంగా అభివర్ణించారు.

దేశానికి రాధాకృష్ణన్ అందించిన సేవలకు గౌరవార్థం ఏటా మనం సెప్టెంబర్ 5న ఆయన జన్మదినం నాడు ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం.

# మహాత్ములు

వివరాలు 5లో...

# మహాత్ములు

ప్రపంచంలో మంచి, చెడు కలిసే ఉంటాయి. మనషుల్లోనూ మంచివారు, చెడ్డవారు ఉంటారు. మనిషి ఎప్పుడూ మంచి పనులు చేస్తూ, సాధ్యమైనంత వరకు ఇతరులకు మేము చేయడానికే ప్రయత్నించాలి. అలా అందరికీ మేలు చేసి, నిస్వార్థంగా సేవలు అందించి లోకహితం కోసం అనవరతం పాటుపడి చరిత్రలో, జనుల గుండెల్ల మహాత్ములుగా నిలిచపోయిన వారెందరో ఉన్నారు. గాంధీ సత్యం, శాంతి, అహింస విధానాలను పాటిస్తూ నిరాడంబర, నిస్వార్థ జీవితాన్ని గడుపుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పరితపించి, పరిశ్రమించి మహాత్ముడయ్యాడు.

ఆపదలు కలిగినా, క్లిష్ట పరిస్థితులు ఎదురైనా మహాత్ములు ధైర్యాన్ని వీడరు. ఎన్ని తత్వాలు మారినా, ప్రళయం సంభవించినా సప్త కుల పర్వతాలుగాని, సప్త సముద్రాలుగాని తమ పరిధి దాటలేదు. పదుగురి శ్రేయం కోసం పాటుపడటమే మహాత్ముల ఆశయం, లక్ష్యం. అత్యాశ లేకపోవడం, ఓర్పు కలిగి ఉండడం, గర్వం లేకపోవడం, చెడ్డ పనులవైపు మనసు పెట్టకపోవడం, సత్యం చెప్పడం, పూజనీయులను గౌరవించడం, శత్రువునైనా దయాదృష్టితో చూడటం, వినయ విధేయతలు కలిగి ఉండటం ఇత్యాదులన్నీ మహాత్ముల లక్షణాలు.

సముద్రం ఎంత అబ్బురపాటు కలిగిస్తుందో పరిశీలించిన వారికే తెలుస్తుంది. అందుకే భర్తృహరి ఇలా అంటాడు. 'కడుపులో పద్నాలుగు లోకాలను ధరించిన శ్రీ మహావిష్ణువు శయనించడానికి ఆధారం కల్పిస్తూనే మరోవైపు ఆ విష్ణువు శత్రువైన కాలకేయాది రాక్షసులు నిర్భీతిగా నివసించడానికి అవసరమవుతుంది. ఇంద్రుడి భయంవల్ల మైనాకుడు మొదలైన పర్వత రాజులు దాక్కోవడానికి నిలయమైనా, ప్రళయ మేఘాల ప్రభంజనమనదగ్గ బడబానలం తనను పీల్చేస్తున్నప్పటికీ వర్ధిల్లుతుంది. సజ్జనులు ఇలాంటివారే తామెన్ని కష్టాలు అనుభవిస్తున్నా పరులకు ఆశ్రయమివ్వడానికి వెనకాడరు. పరోపకారమే ప్రధానమని, అదే తమ జీవిత ధ్యేయమని తలచేవారే ఎన్నటికీ గణనీయులు అనదగినవారు. వారి జన్మ సఫలీకృతమైనట్లే మిగిలిన వారంతా ఇలాంటి మహాపురుషులపై ఆధారపడినవారే.

ఈ దేహం ఉన్నది ఇతరులకు ఉపకారం చేయడం కోసమే అనుకునే స్వభావం మహాత్ములది. వృక్షాలు, నదులు, గోవువు ఇలాంటి లక్షణాలు కలిగి ఉంటాయి. ఏమీ ప్రార్థించకుండానే సూర్యుడు పద్మాలను వికసింపజేస్తాడు. చంద్రుడు కలువలను విప్పారజేస్తున్నాడు. సత్పురుషులు ఎవరిచేత అడిగించుకోకుండానే ఇతరులకు సదా మేలు చేయడానికే ఇష్టపడుతారు. విష్ణు సహస్రనామాల్లో భగవానుడు సత్పురుషులకు నిలయుడని పేర్కొన్నారు. అనునిత్యం అహింస, ఓర్పు, రుజువర్తనం, పెద్దల సేవ, శుచిత్వం, ఇంద్రియ నిగ్రహం, అహంకారరాహిత్యం, నిశ్చలమైన మనసు, భగవదర్భక్తికి, దుష్టులకు దూరంగా ఉండటం, మోక్షంపట్ల ఆపేక్ష కలిగి ఉండటం తది తరాలు.. మహాత్ముల లక్షణాలుగా ఆర్యులు సెలవిచ్చారు. వీరికే భగవంతుడి సంపూర్ణ అనుగ్రహం లభిస్తుంది. పైన చెప్పినవాటిని దైనందిన జీవితంలో అనుసరించాలి. ఈ సద్గుణాలన్నీ సత్పురుషులకు ఆభరణాలు. అందుకే అలాంటి గుణాలు కలవారు మహాత్ములయ్యారు.